# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 161 | సోమవారం 09 -06 -2025 | పేజీలు : 12 | వెల - 3






# నందీశ్వరా.. ఏమిటీ దోపిడీ..!



- టికెట్స్.. పూజల రూపంలో అక్రమాలు
- రుద్రాక్ష పేరుతోనూ దోచేస్తున్న వైనం
- మాయమైన రెండు కిలోల వెండి
- ఇద్దరు ఉద్యోగులు, ఓ మండల నాయకుడి దందా
- నెలకు రూ.లక్షల్లో వసూళ్లు
- దుకాణాల నుంచి నెలవారీ మాముళ్లు

2లో

నంద్యాల, ప్రతినిధి పల్లె వెలుగు

పవిత్ర పుణ్యక్షేత్రమైన మహానంది క్షేత్రంలో భక్తులు నిత్యం దోపిడీకి గురి అవుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. టికెట్స్, పూజలు, భక్తులిచ్చే బహూకరణలు వరకు ఇలా. ఎక్కడ పడితే అక్కడ అందిన కాటికి దోచేడమే లక్ష్యంగా అక్కడ కొందరు ఉద్యోగులు ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. అధికారులతో పాటు ఓ మండల నాయకుడు కలిసి తమదైన శైలిలో నెలవారి అక్రమ వసూళ్లకు తెరలేపి నెలకు లక్షల్లో సొమ్ము

# "వేశ్యలు" అంటూ చేసిన

## ఈ వ్యాఖ్యలను ఉపేక్షించే పరిస్థితే లేదు

- రాజధాని మహిళలపై సాక్షి టీవీలో జర్నలిస్ట్ కృష్ణంరాజు వివాదాస్పద వ్యాఖ్యలు
- జర్నలిస్ట్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం, ఖండన
- స్త్రీ జాతిని అవమానిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేసిన సీఎం
- మాజీ సీఎం జగన్ తీరుపై చంద్రబాబు అసంతృప్తి, విచారం
- మహిళల మనోభావాలు దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



# వామ్మో జూన్..



- -పేద, మధ్య తరగతి కుటుంబాల్లో గుబులు
- -12 నుంచి ప్రారంభం కానున్న పాఠశాలలు
- -పొలం బాట పట్టనున్న రైతులు
- -రెండు వైపులా ఖర్చులు

2లో

# అమరావతిలో అపోలో ఆస్పత్రి



## ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన అపోలో చైర్మన్ ప్రతాప్ సీ రెడ్డి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అపోలో చైర్మన్ డాక్టర్ ప్రతాప్ చంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ వచ్చిన ఏపీ సీఎంతో ఆదివారం ఆయన భేటీ అయ్యా రు. ఈ సందరరేగా ఏపీ రాజధాని అమరావతిలో ప్రపంచ స్థాయి ఆస్పత్రిని నిర్మించాలని అపోలో చైర్మన్‌ను చంద్రబాబు కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. అమరావతిలో ప్రపంచస్థాయి సౌకర్యాలతో అపోలో ఆస్పత్రిని నిర్మిస్తామని చంద్రబాబుకు తెలిపారు.

## విజయవాడలో 'సెలూన్ కొనికి' ప్రారంభోత్సవం



- విజయవాడలో 'కొనికి' పేరుతో నూతన సెలూన్ ప్రారంభం
- ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- పాల్గొన్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు
- సెలూన్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు
- ట్రెండీ దుస్తుల్లో ఆకట్టుకున్న పవన్



# ఉపాధి కూలీలకు భరోసా..

ప్రమాద బీమా రూ.50 వేల నుంచి రూ.4 లక్షలకు పెంపు

2లో

ఉపాధి హామీ పథకంలో పని చేసే శ్రామికులకు గత వైసీపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసింది. ప్రమాదవశాత్తు వారు మరణిస్తే కేవలం ప్రమాద బీమా రూ.50 వేలు మాత్రమే చెల్లించే వారు. దీంతో ఆ కు టుంబాలు వీధి పాల య్యాయి. కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న రైతులు, కూలీలకు ప్రమాద బీమా మొత్తాన్ని రూ.50వేల నుంచి రూ.4 లక్షలకు పెంచడంతో వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర?యం వల్ల కర్నూలు జిల్లాలో మూడున్నర లక్షల కుటుంబాలు, నంద్యాల జిల్లాలో 2 లక్షల కుటుంబాలు ప్రయోజనం పొందనున్నాయి.

**ప్రమాద బీమా పెంపు**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేస్తున్న ఉపాధి శ్రామికులకు మేలు చేకూర్చే కార్యక్రమాన్ని ఇటీవల వెల్లడించారు. ఈ పథకం కింద ఉమ్మడి జిల్లాలో 1.70 లక్షల మంది ప్రస్తుతం పనులు చేస్తున్నారు. వీరికి రోజూ వారి వేతనం రూ.307కు పెంచారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల అమరావతిలో నిర్వహించిన ఉపాధి శ్రామికుల ఆత్మీయ కలయికలో భాగంగా బీమా పరిహారంపై ప్రకటన చేశారు. పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు

# నందీశ్వరా.. ఏమిటీ దోపిడీ..!

చేసుకుంటున్నారని సమాచారం. వీరితో పాటు అక్కడ పనిచేసే బావ బామ్మర్థులు సైతం రుద్రాక్షల పేరుతో భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. పైగా అక్కడ జరిగే వ్యవహారంపై ఎవరైనా ప్రశ్నించినా.. ఆరా తీసినా వెంటనే సంబంధిత ప్రజాప్రతినిధి పేరు అడ్డుగా వాడుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. మొత్తంగా మహానందీ క్షేత్రంలో జరిగే పలు వ్యవహారాలపై భక్తులతో పాటు ప్రజల్లో పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదే క్రమంలో దేవుడికే శఠగోపం పెట్టారనే ప్రచారం జోరందుకుంది. ఫారెన్‌కు చెందిన రెండు కేజీల వెండి మాయం కావడమే ఇందుకు నిదర్శనం.

**తమదైన శైలిలో చేతివాటం..** మహానందిలో భక్తులు తాకిడి ఎక్కువ. ఇదే అదనుగా భావించిన కొందరు ఉద్యోగులు సైతం తమదైన శైలిలో చేతివాటం ప్రదర్శించి సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఉద్యోగుల్లో కీలక అధికారి కిందిస్థాయిలో పనిచేస్తున్న ఓ అధికారితో పాటు.. అర్చకుల్లో బావ బామ్మర్దులు కలిసి పలు రూపాల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఒకే టికెట్‌పై ఎక్కువ మంది భక్తులు పంపి దర్శనాలు చేయిస్తున్నారని సమాచారం. ఇదీ చాలదన్నట్లుగా.. రుద్రాక్ష పూజల పేరుతో భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారని సమాచారం. భక్తుల ఏదైనా సమస్యతో వస్తే.. ఆయా భక్తుల సమస్యల బట్టి రూ.500 నుంచి రూ.2000 వరకు వసూలు చేస్తారని తెలిసింది. ఈరూపంలోనే రోజుకు సుమారు రూ.10వేలకు పైగానే వస్తుందని సమాచారం. ఈలెక్కన నెలకు లక్షల్లోనే వారి జేబుల్లోకి వెళ్తున్న ట్లైంది. కార్తీక మాసంలో అడ్డదారిలో దర్శనాలు చేయించి ఉద్యోగులు రూ. లక్షల్లో సొమ్ముచేసు కున్నారనే విమర్శలు లేకపోలేదు. అర్చకులను ప్రతి మూడు నెలలకు ఒకసారి విభాగాలను మార్చాల్సి ఉన్నా ఆదాయం వచ్చే విభాగాల్లో కొందర్ని అక్కడే నెలల తరబడి కొనసాగిస్తున్నారని సమాచారం. అలాగే ఓ ఇన్‌స్పెక్టర్ (ఆలయంలో పనిచేసే అధికారి బంధువు) పెద్దఎత్తున అవినీతి పాల్పడుతున్నట్లు సమాచారం. మహానంది క్షేత్రంలోని వివిధ ఆలయాలను అక్రమంగా వసూలు చేస్తున్నట్లు తెలిసింది. సిబ్బంది పట్ల కూడా దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం.

**రసీదులు ఇవ్వకుండా..** భక్తులు స్వామికి ఏదో రకమైన కాను కలు ఇస్తుంటారు. కానుకలు ఇచ్చిన వెంటనే తగిన రసీదు కూడా ఇవ్వాలి. ఫారెన్‌కు చెందిన ఇద్దరు(దంపతులు) 2020 సెప్టెం బరు నెలలో స్థానికులు ఇద్దరి సహకారంతో వచ్చి స్వామివారిని దర్శించు కున్నా రు. ఆతర్వాత స్వామివారికి రెండు కేజీల వెండి(నాలుగు బిస్కెట్‌లు) కానుకగా అందజేశారు. ఇదే సమయంలో అప్పటి ఆలయం ఉన్నతాధికారి లేరని సాకుగా చెప్పివారికి తగిన రసీదు ఇవ్వలేదని తెలిసింది. ఇప్పటికి తగిన రసీదు ఫారెన్ వాళ్లకు కానీ వారిని పిలుచుకుని వచ్చిన స్థానికులకు(ఇద్దరు వ్యక్తులకు) కానీ ఇవ్వ లేదు. ఆ వెండిని మాయం చేశారనే ప్రచారం అప్పట్లో సాగింది. ఇటీవల అక్కడ పనిచేస్తున్న ఉద్యో గుల్లో లావాదేవీల విషయంలో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈనేపథ్యంలో ఆ రెండు కేజీల వెండి విషయం మరోమారు బయటపడినట్లైంది. ఇంటి దొంగను ఈశ్వరుడైనా కనిపెట్టలేడ న్నట్లుగా మహానందిలో పరిస్థితి ఏర్పడింది.

**ఏజెన్సీ నిర్వాహకుడికి చుక్కలు**

మహానంది ఆలయంలో ఓఏజెన్సీ కింద 50మంది పనిచేస్తుంటారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి సదరు ఉద్యోగులను పలురకాలుగా బెది రించి క్యాష్ చేసుకోవడం ఇక్కడి నైజం. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే అక్కడ పనిచేస్తున్న ఇద్దరు కీలక అధికారులు.. మండల నా యకుడితో కలిసి తమదైన శైలిలో సదరు ఏజెన్సీ నిర్వాహకుడికి చుక్కలు చూపించారు. ప్రజాప్రతినిధి పేరు చెప్పి మరీ భయపెట్టారని తెలిసింది. 20మంది ఉద్యోగులను ఉద్యోగం నుంచి తీసేస్తున్నామని చెప్పండి.. అని సదరు ఏజెన్సీ నిర్వాహకుడికి ఈముగ్గురు ఆదేశిస్తే.. సదరు నిర్వాహకుడు వారందర్ని తీసేస్తున్నామని చెప్పాడు. లేదంటే ఈ ముగ్గర్ని కలవాలని సలహా ఇచ్చారని తెలిసింది. దీంతో ఆ ఉద్యోగులు ఈ ముగ్గురిని కలిస్తే.. సదరు మండల నాయకుడి ద్వారా ఒక్కొక్కరి నుంచి రూ.30 నుంచి 50వేల వరకు తీసుకుని య?థావిధిగా విధుల్లో కొనసాగించారని బాధిత వర్గాల నుంచి తెలిసింది. ఈ లెక్కన వారికి లక్షల్లో వారి జేబుల్లోకి వెళ్లినట్లైంది.

**మండల నాయకుడు చెప్పింది జరగాల్సిందే.**

. మహానంది క్షేత్రంలో ఓ మండల నాయకుడు, ఇద్దరు అధికారులు వివిధ రూపాల్లో నెలకు రూ.లక్షలు ముడుపులు తీసుకుంటున్నట్లు సమాచారం. ఎవరైనా సదరు విషయాలపై ప్రశ్నించినా.. ఆరాతీసినా.. ఈ ముగ్గురు ఆ ప్రాంత ప్రజాప్రతినిధి పేరు చెప్పి తప్పించుకుంటున్నారనే ఆరోపణలు లేక పోలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. ఆలయంలో సదరు మండల నాయకుడు ఏమీ చెప్పితే.. అదీ జరిగి తీరాల్సిందే.. లేకుంటే ఎంతటి వారైనా హడలెత్తాల్సిందే అనే ప్రచారం లేకపోలేదు. ఏది ఏమైనా నేడు ఆశాఖ మంత్రి సైతం స్పందించి ఇక్కడ జరిగే అక్రమాలపై ప్రత్యేక ద ృష్టిసారించి భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**నెలవారీ మాముళ్లకు పాల్పడుతుంటే..**

నిబంధనల ప్రకారం ప్రతి దుకాణం వద్ద ధరల పట్టికను ప్రదర్శించాలి. సదరు నిబంధనలు అమలుచేయాల్సిన బాధ్యత ఆలయ అధికారులదీ. కానీ.. కట్టడి చేయా ల్సిన అధికారులే నెలవారీ మాముళ్లకు పాల్పడుతుంటే ఏమాత్రం నియం త్రణ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఆయా దుకాణాల నుంచి నెలకు రూ. లక్షకు పైగానే వసూళ్లు చేస్తున్నారని సమాచారం. ఇదే అదునుగా భావించి సదరు దుకాణాల యజమానులు సైతం వచ్చే భక్తులను అధిక ధరలతో బురిడి కొట్టిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ప్రైవేట్ లాడ్జీల నిర్వాహకులతో ఆలయంలో పనిచేసే కొందరు ఉద్యోగులు ఒప్పందం కుదుర్చుకుని నెలకు ఇంత అని...? టికెట్ లేకుండా అడ్డదారిలో పూజలు చేయించడం క్యాష్ చేసుకోవడం రోజువారీ దినచర్యగా ప్రచారం సాగుతోంది.

**అడ్డదారిలో రికార్డుల్లో నమోదు**

అక్కడ పనిచేస్తున్న కొందరు అర్చకులకు ఎలాంటి అర్హతలు లేకపోయినా.. పూర్వీకుల నుంచి తమ సంప్రదాయం కొనసాగిస్తున్నామని(వారసత్వపు హక్కు వచ్చే విధంగా) తగిన ఇద్దరి పేర్లను రికార్డుల్లో నమోదు చేశారని సమాచారం. ఈ వ్యవహారంలో ఆశాఖ ఉన్నతాధికారుల నుంచి ఇక్కడ పనిచేస్తున్న ఉన్నతాధికారులకు రూ.లక్షల్లో చేతులు మారాయనే ఆరోపణలు లేకపోలేదు. ఇక్కడి నుంచి బదిలీ అయిన ఓ ఉద్యోగికి రావాల్సిన పెండింగ్ ఏరియర్స్, తదితర వాటిని మంజూరు చేయడానికి కొందరు అధికారులు రూ. లక్షల్లో తీసుకున్నారని సమాచారం.

# “వేశ్యలు” అంటూ చేసిన ఈ వ్యాఖ్యలను ఉపేక్షించే పరిస్థితే లేదు

రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి సాక్షి టీవీ ఛానల్ లో క ృష?ంరాజు అనే జర్నలిస్ట్ తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజధాని గురించి, అక్కడి మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ‘వేశ్యలు’ అంటూ చేసిన దారుణమైన వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ, మీడియా ముసుగులో సాగుతున్న ఇలాంటి విక ృత చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. “తన సొంత మీడియా చానల్ ద్వారా జరిగిన ఈ దారుణాన్ని ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరం.

ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనది. స్త్రీమూర్తులను ఆరాధించే సమాజం మనది. ఇది మన సంప్రదాయం. మన భారతీయ జీవన విధానం. ముఖ్యంగా మన తెలుగు ప్రజల విషయానికి వస్తే ఆడబిడ్డను, అమ్మను ఎంతో ఆదరణతో చూస్తాం. అలాంటి మన రాష్ట్రంలో రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా ఏకంగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం. వాళ్లు ఎప్పుడూ అనుసరించే ఈ విష సంస్కృతిపై తిరుగుబాటుగా గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చినా వారి వైఖరిలో మార్పు రాలేదనేది సుస్పష్టం.రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టు దాటి మహిళల మనోభావాలను గాయపరచిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటాం. గత విధ్వంస ప్రభుత్వం పై రాజధాని మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకుని ఆ ప్రాంత మహిళలపై ఉద్దేశ్యపూర్వకంగా, నీచాతినీచంగా చేసిన ఈ వ్యాఖ్యలు మొత్తం మహిళా సమాజాన్నే అవమానించడం. మహిళలను గౌరవించే,

వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచే కూటమి ప్రభుత్వం ఈ నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుంది” అని చంద్రబాబు పేర్కొన్నారు.

# వామ్మో జూన్

జూన్ నెల వచ్చిందంటేనే పేద, మధ్య తరగతి కుటుంబాలకు గుబులు మొదలవుతుంది. ఓ వైపు పాఠశాలలు ప్రారంభం కానుండడం, మరోవైపు సాగు పనులు, ఇంకొక వైపు వైరల్ జ్వరాల ముప్పు పొంచి ఉండడం వెరసి సగటు జీవిపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. మరో నాలుగు రోజుల్లో బడి గంట మోగనుంది. ఇన్నాళ్లు ఆట పాటల్లో మునిగిన విద్యార్థులు బడి బాట పట్టనున్నారు. ఈనెల 12న పాఠశాలలు తెరుచుకోనుండటంతో తల్లిదండ్రుల్లో టెన్షన్ మొదలైంది. పిల్లలను బడుల్లో చేర్పించడం, ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, ట్రంకు పెట్టెలు, బ్యాగులు, టై, బెల్టు, షూస్, ఇతర స్టేషనరీ, రవాణా చార్జీల వంటివి ఉంటాయి, వీటికే వేలాది రూపాయాలు వెచ్చించాలి. మరోవైపు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో పెరిగిన ఫీజులను చూసి తల్లిదండ్రులు జడుసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లలో ఎల్‌కేజీ విద్యార్థులకే రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ స్కూళ్లలో 60 శాతం ఫీజు మొదలే చెల్లించాల్సి ఉంటుంది

**రైతులకు పెట్టుబడి భారం..** జూన్ నెల వచ్చిందంటే రైతుల పైనా భారం ఉంటుంది. ఈ సమయంలోనే వ్యవసాయ పనులు ప్రారంభం అవుతాయి. ఇప్పటికే తొలకరి వర్షాలు కురవడంతో రైతులు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వీటితో పాటు దున్నడం, కూలీలు ఇతర వాటికి ఖర్చులు ఉంటాయి. మొత్తంగా సీజన్ ప్రారంభంలో ఎకరాకు కనీసం రూ.10 వేలైనా ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీంతో పలువురు రైతులు పెట్టుబడి కోసం బ్యాంకులు, వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. మరోవైపు విత్తనాలు, ఎరువుల ధరలు ఈ యేడాది అమాంతంగా పెరగడం రైతులకు మరింత భారంగా మారనుంది.

**పొంచి ఉన్న వ్యాధుల ముప్పు..** వర్షాకాలం వచ్చిందంటే చాలు వ్యాధుల ముప్పు పొంచి ఉంటుంది. పరిశుభ్రత లోపించడం, మురుగు నీరు ఇళ్లలోకి రావడం, మురికి కాలువలు శుభ్రంగా లేకపోవడం, చెత్తాచెదారం పేరుకపోవడం తదితర కారణాలతో దోమలు, ఇతర కీటకాలు వ ృద్ధి చెందుతాయి. దీంతో విష జ్వరాలు రావడం వ్యాప్తి చెందడం వంటివి చోటుచేసుకుంటాయి. వాతావరణ పరిస్థితులు మారుతుండడం వల్ల చిన్న పిల్లలు, పెద్దల్లో సైతం వాంతులు, విరేచనాలు, జ్వరాల వంటివి రావడానికి ఆస్కారం ఏర్పడుతుంది. దీని వల్ల ఆసుపత్రులు, ల్యాబ్‌ల ఖర్చులతో పాటు మందులకు అధికంగా వ్యయం చేయాల్సి ఉంటుంది.

**జూన్‌లో ఆర్థిక భారం ఎక్కువ**

**-అడిగొప్పుల రజిని, గ ృహిణి, మెట్‌పల్లి** ప్రతీ యేడాది జూన్‌లో అటు పిల్లల బడి ఫీజుల, ఇటు ఇంటి ఖర్చులు ఎక్కువవుతుంటాయి. దీంతో ఆర్థిక భారం ఎక్కువగా ఉంటుంది. పేద, మధ్య తరగతి కుటుంబాలకు జూన్‌లో ఆర్థిక కష్టాలు ఎదురవుతుంటాయి.

**ఫీజులను నియంత్రించాలి**

**-దొనికెల నవీన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు**

ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజులను ప్రభుత్వం నియంత్రించాలి. రూ.లక్షల్లో ఫీజులు ఉండడం వల్ల తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం పడుతోంది. పిల్లలను మంచి స్కూళ్లలో చదివించి ప్రయోజకులను చేయాలని తల్లిదండ్రులు కార్పొరేట్ బాట పడుతున్నారు. వారిలో ఉన్న బలహీనతను ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయి.

## రేపటి కాలం ఈరోజుకంటే మెరుగ్గా ఉంటుంది.

**-అది నిజమవ్వడానికి నాలో శక్తిఉంది,**

మంత్రాలయం జూన్8 పల్లె వెలుగు (ప్రతినిధి) ఇది ఒక మార్గదర్శక మైన వేదాంత త్రెంపు. ఇది చరిత్రలో ఎందరో మహాను భావుల జీవితాల్లో నేటికీ సజీవంగా వెలసిన ఓఅంతరంగ భావన. ఇప్పటికి కూడా ఇది ప్రతి విజయ వంతుడి హ ృదయంలో తడిమే దీపం. గొప్పవాడిగా మారే తొలి నిమిషం భవిష్యత్తు మీద విశ్వాసం. పూర్వం సముద్ర గుప్తుడి కథ విన్నారా? అతను చరిత్రకారుల పర్యవేక్షణలో “ఇండియాలోని నెపోలియన్” అనిపించు కున్నాడు. ఓచిన్న రాజ్యాన్ని పాలిస్తూ తన సామర్థ్యం, సాహసం, భవిష్యత్తుపై నమ్మకం కలగడంతో గుప్త సామ్రాజ్యాన్ని భారతదేశం అంతటా విస్తరించాడు. అతని జీవితంలో కీలక మలుపు అప్పుడే వచ్చింది. చుట్టు పక్కల పరిస్థితులు ఎంత దురరేమైనా, తనలో ఉన్న శక్తిని అతను పూర్తిగా విశ్వసించాడు. మన జీవితం కూడా అలాంటిదే. ఒక సామాన్య మనిషి తలకిందులైన పరిస్థితులనూ తన దృఢమైన లక్ష్యంతో అదుతేంగా మార్చగలడు. ఇది మనిషి చేతిలో ఉన్నశక్తి, అది భగవద్గీతలో చెప్పిన ఉద్ధరేత్ ఆత్మనా త్మానం అనే శ్లోకం వంటి సత్యం. భగవద్గీత వ్యాసమహర్షి ఓకల పెరుగుతుంది. నీరు పోస్తేనే ఒక యువకుడి కథ. అతను పేదవాడు. ఇల్లు లేని స్థితిలో తిండి కోసం గంటల తరబడి పనిచేసేవాడు. కానీ అతనికి ఒకే ఒక నమ్మకం రేపు బాగుంటుంది. ఇది తాత్కాలికం. నేనైతే మార్చగలను. అతను ఓచిన్న గ్రంథాలయంలో ఉండి రోజుకు ఒక పుస్తకం చదివేవాడు. రోజురోజుకీ అతని ఆలోచనలు మారాయి. ఆ యువకుడు ఎవరో కాదు అబ్రహామ్ లింకన్, అమెరికా మాజీ అధ్యక్షుడు. అతని జీవితమంతా ఒక కల, ఆ కలను నిజం చేయాలన్న శక్తివంతమైన నమ్మకం. మన జీవితాల్లోనూ సమస్యలు, నిరాశల వలయాలు చుట్టు కుంటాయ్. కానీ ఒక చిన్న ప్రేరణ నేనైతే ఈవలయాన్ని మించినవాడిని అనే ధైర్యం ఉంటే, ఏగులాబీ మొక్కయినా పుష్పించగలదు. మన ఊరి కథ శ్రీనివాస రామానుజులు మధ్య యుగాల్లో పూర్వాంధ్రలో జీవించిన శ్రీనివాస రామానుజులు అనేవారు ఉన్నారు.వారు అసమానమైన మేధావులు. సాంప్రదాయ వ్యతిరేకతల నడుమ, తమ భావజా లాన్ని నిలబెట్టడానికి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. కానీ భవిష్యత్తులో తాము వ్రాసే తత్త్వచింతనలు సమాజానికి మార్గదర్శకం అవుతాయని ఆయన నమ్మకం కోల్పోలేదు. ఆయన గిరిజన గ్రామాల్లోకి వెళ్లి వేదసారం చెప్పిన గొప్ప వ్యక్తి. ఆయన నమ్మకం ప్రజలపై ఉండేది కాదు తన ఆలోచనలు సమాజాన్ని మార్చగలవన్న ధైర్యంపై ఉండేది. అదే విశ్వాసం, ఆయనను చరిత్రలో నిలబెట్టింది. పురాతన వేదాంత ధారాలపై రామానుజుల రచనలు. విజయం అనే వ ృక్షానికి మొదటి విత్తనం అదిసాధ్యమే అనే జ్ఞానం జాఫ్ అనే వ్యక్తి కథ. ఇతను మొదటి ప్రపంచ యుద్ధంలో ఓసైనికుడిగా పనిచేశాడు. యుద్ధం తర్వాత మానసిక దెబ్బలతో బతకలేకున్నాడు. కానీ ఒక చిన్న తత్వ గ్రంథం అతని జీవితాన్ని మార్చింది. గ్రంథం పేరు మాన్’స్ సర్చ్ ఫర్ మీనింగ్” రచయిత విక్టర్ ఫ్రాంక్ల్. అతను ఆ నాజీ శిబిరాల్లో కాలగతి నుండి పరిమితి దాటి ఉన్న ఒక చిన్న గొప్పతనాన్ని చూపించాడు. నీకు ఏం జరుగుతుందన్నది కాదు ప్రశ్న, దానికి నీవు ఎలా స్పందిస్తావన్నదే అసలు విజయమగు మార్గం.

ఈసందేశాన్ని మనం రోజూ అనుభవించవచ్చు. ఉదయం మేలుకోవడం మొదలుకొని, ఎదురయ్యే చిన్నగా మోదలయ్యే ఇబ్బందులను ఎదుర్కొనే తీరులో కూడా మనం ఈ తత్వాన్ని పాటించగలుగుతాం. ఈరోజు మన ఇంటిలో ఒక తల్లి నమ్మకం. ఒక సామాన్య కుటుంబంలోని తల్లి ప్రతి రోజు పొద్దున్నే లేచి తన పిల్లల భవిష్యత్తు కోసం పనిచేస్తుంది. ఆమెకు కాలేజీ చదువు లేదు. ఆమెకు ఉద్యోగం లేదు. కానీ ఆమె నమ్మకం ఉంది. నాపిల్లల భవిష్యత్తు నాకంటే బాగుంటుంది. నేను వారి కోసం రోజుకు పదహారు గంటలు శ్రమిస్తే వారు పాఠశాలలో చదువుతారు, విజయం సాధిస్తారు. ఈనమ్మకం అనాదిగా భారతీయ కుటుంబాలలో గొప్ప విజయాల విత్తనంగా నిలిచింది. ఆతల్లి పేరు చరిత్ర పుటల్లో లిఖించకపోయినా, ఆమె నమ్మకం లక్షల విజయాల వెనుక ఉన్నది. విజయం మొదలవుతుంది. ఓవాక్యం నెమలిపింఛంలా మనసులో మెరవగానే,

**నేనైతే మార్చగలను.** ఈవాక్యం మంత్రం లాంటిది. ఇది ఒక ఖర్చుకూడా లేని శక్తివంతమైన ఆయుధం. దీన్ని ఉపయోగించే ఒక్కొక్కరిని మీరు చూసినా వారు రాసిన పుస్తకాలు, వారి ప్రయాణాలు అందరిలోనూ ఈ రెండు విశ్వాసాలు కనిపిస్తాయి.

**భవిష్యత్తు మెరుగ్గా ఉంటుంది.** అది నిజం చేయగల శక్తినాలో ఉంది. గుర్తుంచుకోవడానికి చిట్కాలు: దుర్గమంటే భయపడకు. దాని వెనుకే విజయాల కొండలు ఉంటాయి. అవకాశం రాకపోతే తానే అవకాశమై నిలిచినవాడే విజేత. ఒక పుస్తకం జీవితాన్ని మార్చ గలదు. రోజుకు 10 నిమిషాలు చదవండి. ఒకరోజు కోల్పోయినా రెండవ రోజు కోల్పోకండి. అదే ప్రయాణం. అవకాశాల కోసం ఎదురు చూడకండి.

# ఉపాధి కూలీలకు భరోసా..

మరణించినా, తీవ్ర అంగవైకల్యానికి గురైనా ఆ కుటుంబ సభ్యులకు బీమా వర్తిస్తుంది. ఇది ఇప్పటి వరకు గరిష‘ంగా రూ.50వేలు మాత్రమే ఉండగా.. ప్రస్తుతం రూ.4లక్షలకు పెంచారు.

**లక్షన్నర మందికి లబ్ధి** ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం లక్షన్నర మంది దాకా ఉపాధి పనులు చేస్తున్నారు. వీరంతా సొంత గ్రామాలతో పాటు సమీప గ్రామాలకు పనులకు వెళ్తున్నారు. ఈ క్రమంలో పని ప్రదేశంలో పాము కాటు, వడదెబ్బ, పిడుగు తదితర కారణాల వల్ల మ ృతి చెందుతున్నారు. ఇకపై ఇలాంటి వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించనుంది. కేంద్ర ప్రభుత్వం పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జీవనజ్యోతి బీమా యోజన ద్వారా రూ.2 లక్షలు చెల్లిస్తుండగా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పరిహారం మరో రూ.2లక్షలు కలిపి మొత్తం రూ.4 లక్షల పరిహారాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందిస్తున్నారు. ఉపాధి హామీ పథకం ఉద్యోగులకు కూడా ఆసరా కల్పించేలా వారికి ఇస్తున్న బీమా సాయాన్ని పెంచింది. ప్రస్తుతం ఉపాధి పథకంలో ప్రతి మండలంలో సగటున పది మంది వరకు ఉద్యోగులు ఉన్నారు. ఈ పథకాన్ని అమలు చేస్తున్న నీటి యాజమాన్య సంస్థలో రెగ్యులర్ ఉద్యోగులు ఎవరూ లేరు. చాలా వరకు కాంట్రాక్టు, రిసోర్సు విధానంలో పని చేస్తున్నారు. వీరిలో ఏపీవో, ఈసీ, సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ సిబ్బంది, జిల్లా స్థాయిలో పని చేసే ఉద్యోగులు ఉన్నారు. వీరికి ఇప్పటి దాకా ప్రమాద మరణ, వైకల్య బీమా రూ.3 లక్షలుగా ఉంది. వీరిలో నిర్దేశిత కాలపరిమితి ఉద్యోగులకు (ఎఫ్‌టీఈ) ఈ పరిహారం గరిష్టంగా రూ.30 లక్షలు వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం చేసుకోవడంతో పాటు ప్రస్తుతం అమలవుతున్న వేతన ఖాతాల్లో మార్పులు కూడా చేసింది. తద్వారా ఉమ్మడి జిల్లాలో వందలాది మందికి పై ప్రయోజనాలు అందనున్నాయి.

**ఉపాధి శ్రామికులకు ఎంతో మేలు** కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న శ్రామికులకు, తాత్కాలిక ఉద్యోగులకు ప్రమాద బీమా మొత్తాన్ని పెంచింది. ప్రమాదవశాత్తు మరణించినా, గాయపడినా గతంలో కంటే ప్రస్తుతం ఎక్కువ మొత్తాన్ని పరిహారంగా అందిస్తారు. గతంలో రూ.50వేలు మాత్రమే చెల్లించేవారు. ప్రస్తుతం రూ.4లక్షల దాకా బాధిత కుటుంబ సభ్యులకు అందిస్తారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర?యం వల్ల పేద కుటుంబాల్లో ఈ పథకంపై మరింత శ్రద్ధ పెరిగి ఎక్కువ మంది శ్రామికులు పని కోసం వచ్చే అవకాశం ఉంది.

## విజయవాడలో ‘సెలూన్ కొనికి’ ప్రారంభోత్సవం...

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదివారం విజయవాడలో సందడి చేశారు. నగరంలో కొత్తగా ఏర్పాటు చేసిన “కొనికి” అనే సెలూన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు కూడా పాల్గొన్నారు. ఈ సందరరేగా పవన్ కల్యాణ్, యార్లగడ్డ వెంకట్రావు ఇరువురూ సెలూన్ నిర్వాహకులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపారం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పవన్ కల్యాణ్ లేత నీలం రంగు రౌండ్ నెక్ టీషర్ట్, నలుపు రంగు షార్ట్స్ ధరించి వచ్చారు. ఆయన క్యాజువల్ లుక్ అందరినీ ఆకట్టుకుంది, ట్రెండీగా కనిపించిందని పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తన సోషల్ మీడియా ఖాతా ద్వారా పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

## భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం ముమ్మరంగా సాగుతున్న రోజులు.

మంత్రాలయం జూన్ 08 (పల్లె వెలుగు ప్రతినిధి) భారత జాతీయ నేతలంతా దేశమంతా పర్యటిస్తూ ఉద్యమాన్ని ప్రోత్సహిస్తూ ఉన్నారు. అందులో భాగంగా విశాఖపట్నంలో బహిరంగసభ ఏర్పాటైంది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ హాజరు అవుతున్నారని తెలిసి, సమీప గ్రామాల ప్రజలు పెద్దయెత్తున తరలి వచ్చారు. కళాశాల విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక ఎ.వి.యన్. కళాశాల విద్యార్థులు మరింత ఉత్సాహంగాముందువరుసలో కూర్చొని ఆ మహానేత కోసం నిరీక్షిస్తున్నారు. ఇంతలో నేతాజీ వేదికపైకి వచ్చి ప్రసంగాన్ని ప్రారంభించారు. బ్రిటిష్ కుటిల పాలకులు మనకు స్వాతంత్ర్యం ఇవ్వకపోగా మనల్ని ఆకలిమంటలకు ఆహుతి చేస్తున్నారు. దారుణ హింసా కాండను ఇక సాగనివ్వ కూడదు. అలాంటి ఆదుష్ట పాలకులను మన నేలనుంచి తరిమేయాలి. ఈయజ్ఞంలో సమిధలు అయ్యేందుకు ఈతెలుగు నేలనుంచి ముందుకు వచ్చే యువకులు ఎవరు? అంటూ ధీరగంభీర స్వరంతో సుభాష్ చంద్రబోస్ ప్రశ్నించారు. ఒక్కసారిగా నిశ్శబ్దం. ఇంతలో ముందు వరుస నుంచి ఓయువకుడు లేచి నిలబడి, నేను వస్తాను. ఆతెల్లదొరల దురాగతాలను ఎదుర్కొని, స్వాతంత్ర్య సమరంలో ఆత్మ బలిదానానికి అయినా జంకబోనని తెలుగు బిడ్డగా శపథం చేస్తున్నాను అన్నాడు. ఆ తెలుగుబిడ్డ చొరవకీ, త్యాగనిరతికీ సభలో హర్షధ్వానాలు వెల్లివిరిశాయి. నేతాజీ ఆయువకుడి ఉత్సాహానికి కదిలిపోయి వేదిక దిగి వచ్చారు. అభినందనలతో ఆలింగనం చేసు కున్నారు. సభ ‘వందేమాతరం’ నినాదంతో మారు మోగిపోయింది. అలాఆసభలో నాయకుడై వెలిగిపోయి, నేతాజీనే మెప్పించిన ఆయువకుడు ఎవరో కాదు, మన్యం వీరుడు మన తెలుగు జాతి ముద్దు బిడ్డ అల్లూరి సీతారామరాజు, శపథం చేసిన ప్రకారమే రామరాజు తన జీవితాన్ని స్వాతంత్ర్య ఉద్యమానికి సమిధను చేశాడు.

# వడ్లమూడి విజ్ఞాన్ ప్రభంజనం



ఏపీఈఏపీసెట్ ఫలితాల్లో గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ జూనియర్ కాలేజీకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని విజ్ఞాన్ జూనియర్ కళాశాలల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ తెలిపారు. కళాశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీకూర్మనాథ్ మాట్లాడుతూ వడ్లమూడిలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలకు చెందిన ఎం.ఉమేష్ నారాయణన్ (347), ఎస్ డీ అర్షద్ ( 565), వై.విషు? కార్తీక్ (613), ఎస్.ప్రేమ్ సాగర్ (635), ఎస్ కే ఎమ్రోజ్ (736), వి.యశ్వంత్ మణికంఠ (883), ఎం.కవిత (2735), జీ వీ ఏ.తేజస్వి (3008), విద్యా కళ (3415) ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. 1000 లోపు ర్యాంకులు ఆరుగురు విద్యార్థులు, 5000 లోపు ర్యాంకులు 25 మంది విద్యార్థులు, 10000 లోపు ర్యాంకులు 48 మంది విద్యార్థులు సాధించారని చెప్పారు. విజ్ఞాన్ జూనియర్ కళాశాల నుంచి ఏపీఈఏపీసెట్‌కు హాజరైన విద్యార్థులందరూ ర్యాంకులు సాధించారని తెలియజేశారు. ప్రణాళికబద్ధమైన విద్యాబోధన వల్లనే అన్ని పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని వెల్లడించారు. 48 ఏళ్లకుపైగా అనుభవం, అవగాహనతో తాము విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఉత్తమ ర్యాంకులతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్ విద్యాసంస్థల ఉపాధ్యక్షుడు లావు శ్రీక ృష?దేవరాయలు, విజ్ఞాన్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు జె.మోహన్‌రావు, వై.వెంకటేశ్వరరావు, విజ్ఞాన్ జూనియర్ కళాశాలల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## అదానీ కన్నా ఆయన ఎగ్జిక్యూటివ్ ల వేతనమే ఎక్కువట

దేశవిదేశాల్లో పేరొందిన అదానీ గ్రూప్ కంపెనీలలో చైర్మన్ గౌతం అదానీ అందుకునే వేతనం ఆయన కంపెనీలోని పలువురు ఎగ్జిక్యూటివ్ ల కన్నా తక్కువే.. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అదానీ అందుకున్న వార్షిక వేతనం రూ.10.41 కోట్లు కాగా అంతకుముందు ఏడాది రూ.9.26 కోట్లు అందుకున్నారు. దేశంలోని మిగతా పారిశ్రామిక వేత్తలతో పోలిస్తే ఈ వేతనం చాలా తక్కువ అని విశ్లేషకులు చెబుతున్నారు. మిగత కంపెనీల సంగతి పక్కన పెడితే అదానీ గ్రూప్ లోనే పలువురు ఎగ్జిక్యూటివ్ ల వార్షిక వేతనం అదానీ అందుకున్న మొత్తంకన్నా చాలా ఎక్కువ ఉంటుందని సమాచారం.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం.

### అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా...

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో - జూన్ 09 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

#### అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు

అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ %(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.



## రేపు నగరపాలకలో ప్రజా వినతుల స్వీకరణ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సమస్యకు నిర్దేశిత గడువులోపు పరిష్కారం లభిస్తుందని, సమస్య పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు నందు చూడవచ్చని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.




## వచ్చే నెల ఆఖరికి బయో మైనింగ్ పూర్తి చేయాలి





### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో గార్గేయపురం డంప్ యార్డులో జరుగుతున్న బయో మైనింగ్ ప్రక్రియ వచ్చే నెల ఆఖరి నాటికి పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు ఆదేశించారు. ఆదివారం ఆయన డంప్ యార్డులో బయో మైనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ గార్గేయపురం డంప్ యార్డులో కొన్నేళ్ళ క్రితం బయో మైనింగ్ ప్రక్రియను చేపట్టిందని, డంప్ యార్డులో 65 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలకు చెత్తా శుద్ధీకరణ లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికి 43 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలకు బయో మైనింగ్ ప్రక్రియ పూర్తి అయిందన్నారు. మిగిలిన 22 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను వచ్చే నెల ఆఖరికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రామెల్ యంత్రాన్ని వినియోగించుకొని చెత్తను నాలుగు పద్ధతుల్లో ప్రాసెసింగ్ చేస్తారని, ప్లాస్టిక్, ఇనుము, గాజు వస్తువులు, రాళ్లురప్పలను వేర్వేరు చేయడం జరుగుతుందన్నారు. కాగా అంతకుముందు కమిషనర్.. ఏ.క్యాంపు, బళ్ళారి చౌరస్తా, యస్.ఏ.పి. క్యాంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఏ.క్యాంపులో పలు కాలనీల్లో పారిశుద్ధ్య సమస్యలను గమనించిన కమిషనర్, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓ టీ హొటల్ వద్ద అపరిశుభ్రంగా ఉండటంతో సంబంధిత హొటల్ నిర్వాహకుడిపై అసహనం వ్యక్తం చేశారు. అలాగే యస్ఏపి క్యాంపు, బళ్ళారి చౌరస్తా వద్ద నూతన బైపాస్ రహదారిని కమిషనర్ పరిశీలించారు.కార్యక్రమంలో పారిశుద్ధ్య తనిఖీదారుడు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ వారి ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.



## పందిపాడు ఇందిరమ్మ కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించండి







### పందిపాడు ఇందిరమ్మ కాలనీవాసులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లాలోని కల్లూరు మండలంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్లో శ్రీ గోడల హనుమంతురాయుడు దగ్గర నివాసం ఉంటున్న పందిపాడు ఇందిరమ్మ కాలనీవాసులు కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలంటూ గత 15 సంవత్సరాల నుండి మాకు కనీస రోడ్ల సౌకర్యం గాని నీల సౌకర్యం గాని వీధిలైట్లు గాని కాలువలు ఏమీ లేక ఎంతో ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు వర్షాకాలంలో బయటకు రాలేక పనులకు వెళ్లలేక ఎంతో ఇబ్బంది పడుతున్నామని అలాగే తాగడానికి నీళ్లు కోసము మూడు కిలోమీటర్లు వెళ్ళవలసి వస్తుందని రోడ్లు సౌకర్యం సరిగ్గా లేక పిల్లలు పెద్దలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని అలాగే కాలనీలో వీధిలైట్లు సరిగా విషపురుగులు వంటి అనుచరిస్తున్నాయని కాలనీవాసులు ఎంతో భయభ్రాంతులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సెక్షన్ ఇంజనీర్ కి ఫోన్ చేసి కాలనీలో సమస్యలు తీర్చాలంటూ తెలియజేశారు . కాలనీవాసులు ఎన్నోసార్లు అధికారుల చుట్టూ తిరిగి అలసిపోయామంటూ ఆ వేదన వ్యక్తం చేశారు, మున్సిపల్ ఆఫీసు చుట్టూ చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయింది అదిగో రోడ్లు ఇది ఒక కాలువలు వస్తున్నాయని మాటలు మాత్రం చెప్పారు కాలనీకి వచ్చి సందర్శించి అధికారులు ఇంత ఖర్చు వస్తుందని తెలిపారు. రెండు మూడు నెలలు రోడ్లు వస్తాయని తెలిపి సంవత్సరం కావాల్సిన రోడ్లు మాత్రం కాలేదు ఇప్పటికైనా కాలనీవాసుల ఆవేదన అర్థం చేసుకొని రోడ్లు వచ్చేలాగా అధికారులని



కాలనీవాసులు వేడుకున్నారుఈ కార్యక్రమంలో ,రాము, నాగేంద్రుడు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు


## టిడిపి నాయకులపై వైసీపీ నాయకుల దాడి

### 15 మంది వైసీపీ నాయకులు ఇంటిపై దాడి చేయడంతో ముగ్గురుకు తీవ్ర గాయాలు , కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో టిడిపి నాయకులు రాజలింగం పై వైసీపీ నేతలు దాడి చేశారు. ఆదివారం సాయంత్రం కల్లూరు చెన్నమ్మ సర్కిల్ శ్రీనివాస నగర్ లో టీడీపీ నాయకుల ఇంటిపై వెళ్లి 15 మంది వైసీపీ నాయకులు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచారు. నిద్రలో ఉన్న రామలింగను అతని భార్య, సుభద్రను, కుమారుడు వెంకటరమణాను తీవ్రంగా గాయపరిచారు. వైసీపీకి చెందిన అబ్రహం, రాంబాబు గతంలో కూడా వీరిపై దాడి చేశారని బాధితులు తెలిపారు. ఒకసారి గా 15 మంది ఇంటిపై దాడి చేయడం దారుణమన్నారు. గతంలో వారిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదయిందని తెలిపారు. రాజలింగంకు ఏడున్నర లక్ష డబ్బులు ఇవ్వాలని ఆ విషయంలో గతంలో కూడా దాడి చేశారని తెలిపారు. ఎప్పుడు టిడిపికి మద్దతు ఇచ్చినందుకే తమపై దాడి చేస్తారన్నారు. స్థానికులు 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. బాధితులు కర్నూల్ నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కర్నూలు నాలుగో పట్టణ ఎస్సై కిషోర్ కుమార్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వారి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు.





## 2047 సంవత్సరం నాటికి ఆరోగ్యకరమైన, సంపన్నమైన మరియు సంతోషకరమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



### కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో 2047 సంవత్సరం నాటికి ఆరోగ్యకరమైన, సంపన్నమైన మరియు సంతోషకరమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ తెలిపారు.. ఆదివారం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు పైన ఉన్న రూపాల సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు..యోగా శిక్షకుల ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు.. ఈ సందర్భంగా కర్నూలు ఆర్డీఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2047 సంవత్సరం నాటికి ఆరోగ్యకరమైన, సంపన్నమైన మరియు సంతోషకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యమన్నారు.. అందులో భాగంగానే యోగాంధ్ర మాసోత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు.. ఈరోజు ఇక్కడ నిర్వహించిన కార్యక్రమాన్ని చాలా విజయవంతం చేశారని ఇదే స్ఫూర్తితో జూన్ 21వ తేదీ నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమంలో కూడా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..

సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ మాట్లాడుతూ జూన్ 21 వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం లో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు... కార్యక్రమంలో దేవాదాయ శాఖ %ూాజ% సుధాకర్ రెడ్డి, సైనిక్ వెల్ఫేర్ అధికారి, కర్నూల్ మండల తహసీల్దార్ రమేష్,దిన్నెదేవరపాడు సర్పంచ్ మాధవస్వామి తాండ్రపాడు సర్పంచ్ జయన్న, టీడీపీ నాయకులు పెరుగు పురుషోత్తమ్ రెడ్డి, యోగా అసోసియేషన్ కార్యదర్శిఅవినాష్, యోగ శిక్షకులు, ప్రజలు పాల్గొన్నారు..





# కేజీఎఫ్ సినిమా తరహాలో మట్టి తవ్వకాలు..





### అనుమతులు కొంత.. తవ్వేది కొండంత..!
### రైల్వే కాంట్రాక్టర్ కు ఇచ్చిన అనుమతులకు పరిమితి ఎంత..?
### ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల గండి..
### ఒక వ్యక్తికి సేవ చేస్తున్నారా.. సమాజ సేవ చేస్తున్నారా..?

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లి గ్రామ సమీపంలోని అంకిరెడ్డి చెరువు నుంచి రైల్వే పనుల అవసరాల కోసం, ఉన్నత అధికారుల అనుమతులు ఉన్నాయని చెరువులో నుంచి ఎర్రమట్టిని తరలించడం పలు విమర్శలకు తావిస్తుంది. అధికారులు ఒక వ్యక్తికి సేవ చేస్తున్నారా, సమాజ సేవ చేస్తున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంకా మట్టిని ఇలాగే తరలిస్తే చెరువు ఆనవాలు లేకుండా చేస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు నుంచి గుంతకల్లు రైల్వే డబ్లింగ్ పనుల్లో భాగంగా, ఆర్ఎస్ గాజులపల్లె రైల్వేస్టేషన్,నంద్యాల వద్ద పనులకు చెరువు నుంచి లక్ష క్యూబిక్ మీటర్ల మట్టి దాదాపు 40 ఎకరాల మట్టిని తరలించేందుకు ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఇవ్వడం దారుణమని రైతులు ప్రజలు విమర్శలు గుప్పిస్తున్న వైనం. అంకిరెడ్డి చెరువులో కేజీఎఫ్ సినిమా తరహాలో కొన్ని ఎకరాల వరకు, 20 నుంచి 30 అడుగుల లోతు వరకు తవ్వి మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.ఇంతజరుగుతున్నప్పటికీ మైనింగ్ , నీటిపారుదల శాఖ, చోద్యం చూస్తుండటంతో, ఎర్ర మట్టి రవాణాపై పలువురు రైతులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల –గిద్దలూరు జాతీయ రహదారిపై పగలు ,రాత్రి ఎక్కడ చూసినా మట్టి టిప్పర్‌లతో రహదారులు రద్దీగా దర్శనమిస్తున్నాయి.దీనివెనుక అధికారుల, ప్రభుత్వ పెద్దల అండదండలు పూర్తిగా ఉండడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రతీ నిత్యం రోడ్డుపై మట్టి బెడ్డలు పడిపోవడంతో, వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని వాహనదారులు తెలిపారు.టిప్పర్ల ద్వారా ఎర్రమట్టిని సుమారు వంద ట్రిప్పుల వరకు రవాణా చేస్తున్నా ఏ అధికారికి కనిపించకపోవడం పలు అనుమానాలకు, ఆరోపణలకు తావిస్తోంది.నిత్యం రద్దీ ప్రాంతం కావడంతో వాహనాలు అతివేగంగా మట్టిని తీసుకు వెళ్తున్న సమయంలో, ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామస్తులు, వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కోట్లాది రూపాయల మట్టిని, ప్రతినిత్యం తరలించడంతో, అధికారులు చర్యలు తీసుకోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గోరంత అనుమతి పొంది కొండంత తవ్వకాలు జరుపుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధుల తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి, పరిమితులు మించి మట్టిని తవ్వి తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




# సత్తా చాటిన నంద్యాల విద్యార్థి



**మహానంది, పల్లె వెలుగు** ఏపీ ఈఏపిసిఈటి ఫలితాల్లో నంద్యాల జిల్లా విద్యార్థి ప్రతిభలో సత్తా చాటాడు. ఇంజనీరింగ్ విభాగంలో మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన విద్యార్థి రామ్ చరణ్ రెడ్డి ఏపీ ఈఏపిసిఈటి స్టేట్ ఫోర్త్ ర్యాంక్ సాధించారు. నంద్యాల జిల్లాకి ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఈ విద్యార్థి తల్లిదండ్రులు ప్రస్తుతం నంద్యాల జిల్లా రైతు నగరంలో నివాసం ఉంటున్నారు. ఈ విద్యార్థి ఇంటర్మీడియట్ హైదరాబాద్లోని శ్రీ చైతన్య కాలేజీలో 995 మార్కులతో స్టేట్ రెండవ ర్యాంక్ సాధించి, మద్రాస్ ఐఐటిలో సీట్ సాధించాడు. ఈ విద్యార్థి సివిల్స్ చేసి ప్రజలకు సేవ చేయాలని ఆశయంతో ఉన్నట్లుగా విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు.ఈ విద్యార్థి తండ్రి క ృషా?రెడ్డి అధ్యాపకనిగా, తల్లి సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నారు.

# ఆరుగురి మృతదేహాలు లభ్యం

### పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగింత


**భూపాలపల్లి జూన్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడిగడ్డ బ్యారేజి వద్ద జరిగిన సంఘటన లో ఆరుగురి మ ృతదేహాలు లభ్యమయ్యాయి. మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి కి చెందిన తోగరి రక్షిత్, కర్నల సాగర్, పట్టి శివ మనోజ్, మహా ముత్తరాం కు చెందిన పసుల రాహుల్, పట్టి మధుసూదన్, బొల్లెడ్ల రాంచరణ్ గల్లంతే మ ృతిచెందగా రాష్ట్ర విపత్తు నిర్వహణ బ ృందాలతో గాలింపు చర్యలు చేపట్టి, మ ృతదేహాలను వెలికి తీశారు మ ృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహాదేపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు బంధువులకు అప్పుజెప్పారు. దీంతో ఆసుపత్రి ఆవరణంలో బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితుల ఆర్తనాధాలతో మిన్నంటాయి.





# రేణుకా ఎల్లమ్మ తల్లి దయ ప్రజలందరిపై ఉండాలి






### రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు హాజరైన ఎమ్మెల్యే జీఎస్సార్

**భూపాలపల్లి జూన్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** కొత్తపల్లిగోరి మండలం సుల్తాన్పూర్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నేతలు శాలువాలు కప్పి డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. సుల్తాన్పూర్ గ్రామ అభివ ృద్ధికి అన్నివిధాలా క ృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే.. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగ్గయ్యపేట ఉన్నత పాఠశాల వారి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సుల్తాన్పూర్ గ్రామంలో ఆవిష్కరించారు. ఈ నెల 19వరకు ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఆ కార్యక్రమాలను విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# మృగశిర ఎఫెక్ట్.. కిలో ఫిష్ 250పైనే..

### మృగశిర సందడి
### చేపలకు ఫుల్ డిమాండ్
### ధరలు పెంచి అమ్మిన వ్యాపారులు
### కిలో రూ. 250 పైమాటే..



**భూపాలపల్లి జూన్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** మ ృగశిర కార్తె సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఆయా గ్రామాల్లో చేపల అమ్మకాలు జోరుగా సాగాయి. మ ృగశిర రోజు చేపలు తినడం ఆనవాయితీ కావడంతో వ్యాపారులు చేపలను ఎక్కువ మొత్తంలో తీసుకొచ్చి విక్రయించారు. గణపురం మండల కేంద్రంలోని చేపల మార్కెట్‌లో కొనుగోలుదారులతో కిటకిటలాడింది. చేపలను కొనుగోలు చేసేందుకు జనం ఈ మండలం నుంచే కాకుండా పక్క మండలాల నుంచి కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. వ్యాపారులు ఇదే అదునుగా భావించి చేపల ధరలు అమాంతం పెంచేశారు. చేపల రకాలను బట్టి ధరను రూ.250 నుంచి రూ. 400 వరకు పెంచి విక్రయించారు.

# మహానంది మండలంలో ఈదురు గాలులతో కూడిన గాలివాన బీభత్సం.







### అరటి, బొప్పాయి, మామిడి రైతన్నల ఆవేదన..
### దిక్కుతోచని స్థితిలో అన్నదాత..
### నేలకొరిగిన చెట్లు,విద్యుత్ స్తంభాలు..

**మహానంది, జూన్ 08 పల్లె వెలుగు:–** మహానంది మండలంలో ఈదురు గాలులతో కూడిన గాలివాన బీభత్సం స ృష్టించింది.ఆదివారం సాయంత్రం మండలంలోని అల్లీనగరం,అబ్బీపురం,బుక్కాపురం, శ్రీనగరం, తిమ్మాపురం తదితర గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.పలుచోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. మహానంది నంద్యాల రహదారి వెంట విద్యుత్ స్తంభాలు,చెట్లు విరిగిపడ్డాయి.విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది చర్యలు చేపట్టారు. రహదారుల వెంట పడిపోయిన చెట్లను జెసిబి సహాయంతో తొలగించారు.మరి కొన్నిచోట్ల ఇళ్లల్లోకి వర్షపు నీరు రావడంతో,నిత్య అవసరకులు తడిచిపోయి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.గాలీవాన బీభత్సంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.ఈ గాలివాన బీభత్సంతో అరటి,బొప్పాయి చెట్లు నేలపాలు కాగా, మామిడికాయలు నేలరాలాయి.ఆరుగాలం కష్టపడి పండించుకున్న పంటలు చేతికొచ్చే సమయంలో, నేలపాలు కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.గాలి వాన బీభత్సంతో నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ని పట్టివేత




**పల్లె వెలుగు న్యూస్ (ఆమనగల్లు):** కొన్ని రోజుల క్రితం దయ్యాల బోడు తాండ కి చెందిన తరుణ్, తన యొక్క మొబైల్ ఫోను పోగొట్టుకొని, ఆమనగల్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆమనగల్లు ఎస్సై వెంకటేష్ ఉత్తర్వుల మేరకు కానిస్టేబుల్ రఘునాయక్, సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ గుర్తించి ఆదివారం బాధితుడికి అప్పగించడం జరిగింది.

# "మృగశిర " రాకతో చల్లబడిన వాతావరణం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 8 :** మ ృగశిర కార్తి రాకతో వాతావరణం చల్లబడిపోయింది. గత మూడు నెలలుగా వేసవితాపంతో ప్రజలు అల్లాడిపోయారు. రుతుపవనాలు 15 రోజులు ముందే రాష్ట్రంలోకి ప్రవేశించడంతో వాతావరణం చల్లబడిపోయింది. తిరిగి మూడు రోజుల నుండి వేసవి తాపం ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోయారు. ఆదివారం మ ృగశిర కార్తి ప్రవేశిస్తే వాతావరణం చల్లబడి పోతుందని పెద్దలు చెబుతూ ఉంటారు. దీనికి తోడు ఆదివారం సాయంత్రం బండి ఆత్మకూరు మండలంలో అరగంట పాటు ఎడతెరిపి లేని వర్షం కురిసింది. వర్షపు నీరు రోడ్లపై ఎక్కి ప్రవేశించింది. దీనితో వాతావరణం మరింత చల్లబడిపోయింది. వేసవి తాపంతో అల్లాడిపోయిన ప్రజలకు అనుకోకుండా కురిసిన వర్షం కారణంగా వాతావరణం చల్లబడటంతో ప్రజలు హాయిగా సేద తీరుతున్నారు.

# నూతన విజయదుర్గ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం..

**హొళగుంద. పల్లె వెలుగు: జూన్ 08** హొళగుంద మండలానికి చెందిన పారిశ్రామికవేత్త ఈడిగే గోవింద గౌడ్ నూతన విజయదుర్గా పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. బళ్లారి జిల్లా,సిరుగుప్ప తాలూక, మాడుసూరు గ్రామంలో ఈ బంకును ఏర్పాటు చేశారు. బంక్ ప్రారంభోత్సవంలో మొదటి బోనిగా ఆలూరు తాలూకా మాదాసి కురువ ప్రధాన కార్యదర్శి కురువ మల్లయ్య చేతులకు ఎదురుగా బోని కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ప్రారంభమైన విజయదుర్గ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దహ్యాట కురువ మల్లయ్య మమ్మలను పిలిచి బోణిగి చేయించినా గోవింద గౌడ్, రాజేంద్ర గౌడ్, కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు మల్లయ్య తెలిపాడు.మీ వ్యాపారం రోజు రోజు కు అభివ ృద్ధి చెందాలని ఆ మళ మల్లేశ్వర స్వామి, గుళ్యం శ్రీ శరణ గదిలింగప్ప తాత ఆశీర్వాదం ఉండాలని దేవుణి? ప్రార్థిస్తున్నాను.ఈ కార్యక్రమంలో హొళగుందా మాజీ ఎంపీటీసీ ఈరప్ప, కురుకుంద శంకరప్ప,వేణు, పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు:ఎవరూ అధైర్యపడొద్దు





**- పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..**

**- గత ప్రభుత్వ హయాంలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లను ఇవ్వని దుస్థితి..**

**- శంకుస్థాపనలు చేస్తుంటే ప్రతిపక్షాలు జీర్?ంచుకోలేక శిలాఫలకాలను ధ్వంసం**

**- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు మీకు గుండు సున్నా వేయడం ఖాయం..**

**- ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన, లబ్దిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి జూన్ 08 పల్లె వెలుగు ప్రతినిధి** : పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, మొదటి విడతలో ఇళ్లు రానివారు ఎవరూ అధైర్య పడొద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం శాయంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. కొప్పుల, వసంతాపూర్, గంగిరేణిగూడెం, సూర్యనాయక్ తండా, సాధనపల్లి, రాజుపల్లి, కాట్రపల్లి, నూర్జహాన్ పల్లి, ప్రగతిసింగారం, అప్పయ్యపల్లి, నేరేడుపల్లి, పత్తిపాక, హుస్సేన్పల్లి, కొత్తగట్టుసింగారం, సూరంపేట, నరసింహులపల్లి, మాందారిపేట, గోవిందాపూర్, పెద్దకోడెపాక, జోగంపల్లి, మైలారం, శాయంపేట, ఆరెపల్లి గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను హన్మకొండ జిల్లా హౌసింగ్ పీడీ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సభా వేదికల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్టలేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం రూ.22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతీ రూపాయి కూడా పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా ఇవ్వని ప్రతిపక్ష నాయకులు ఆదివారం ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేస్తుంటే చూసి ఓర్వలేక శిలాఫలకాల ద్వంసానికి పాల్పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే ఇటువంటి పనులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. మేము చేస్తున్న అభివ ృద్ధి పనులకు అడ్డుతగిలితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అన్నారు. బీఆర్ఎస్ గుండాయిజం మానుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలను అందుకున్న పలువురు లబ్దిదారులు మాట్లాడుతూ... గత పదేళ్లుగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు ఇళ్లు మంజూరు కాలేదని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.



# చేప ప్రసాదం కోసం పోటెత్తిన రోగులు



**గోషామహల్, జూన్ 8 :పల్లె వెలుగు** ప్రతియేటా మ ృగశిర కార్తి ప్రారంభం సందర్భంగా బత్తిని కుటుంబం పంపిణీ చేసే చేప మందు ప్రసాదం కోసం ప్రజలు పోటెత్తారు. కానీ, ప్రభుత్వ యంత్రాంగం అరకొర ఏర్పాట్లతో రోగులు ఇబ్బందుల పాలయ్యారు. ఆదివారం జరిగిన చేప మందు పంపిణీలో అపశృతి చోటు చేసుకుంది. క్యూలో నిలుచున్న మెదక్ జిల్లాకు చెందిన రిటైర్డు ఉద్యోగి సత్యనారాయణ (75) అనే వ ృద్ధుడు గుండెపోటు రావడంతో కుప్పకూలాడు. నిర్వాహకులు వెంటనే అక్కడి వైద్య శిబిరానికి తరలించి సపర్యలు చేసినా, అప్పటికే మరణించాడని వైద్యులు తెలిపారు. రాష్ట్ర మత్స్యశాఖ అధికారులు 35 కౌంటర్లలో 1.50 లక్షల చేప పిల్లలు పంపిణీ చేశారు. బత్తిని అమర్నాథ్ గౌడ్ కుటుంబ సభ్యులు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు వి.హన్మంతరావు, మధుయాష్కీలతో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమాన్ని ప్రారంభించి తొలుత చేప ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ 170 ఏళ్ల క్రితం దూద్‌బౌలిలో ప్రారంభమైన చేప ప్రసాదం పంపిణీ ఎంతో ప్రాధాన్యం సంతరించుకుని నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు చేరుకుందన్నారు. చేప మందు పంపిణీతో ప్రజలకు బత్తిని కుటుంబం నిస్వార్థ సేవ చేస్తున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు భోజన వసతి, ఇతర ఏర్పాట్లు చేసిన స్వఛ్ఛంద సంస్థలను మంత్రి పొన్నం అభినందించారు. రాష్ట్ర మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్లు సుజాత, శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక్కో చేపపిల్లకు రూ.40 టోకెన్ జారీ చేశామని చెప్పారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు చేప ప్రసాదం కోసం వచ్చిన ఇతర రాష్ట్రాల ప్రజలకు స్వఛ్ఛంద సంస్థలు అల్పాహారం, భోజన వసతి కల్పించి మానవత్వం చాటుకున్నాయి.

# త్వరలో మరో ముగ్గురికి పదవులు

**మల్‌రెడ్డికి అప్పుడు అవకాశం కల్పించేందుకు ప్రయత్నిస్తాం**

**ఈసారి కుల సమీకరణలతోనే ఆయనకు చోటు దక్కలేదు**

**టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్**



**చాదర్‌ఘాట్, జూన్ 8 పల్లె వెలుగు** త్వరలో చేపట్టే క్యాబినెట్ విస్తరణలో మరో మూడు మంత్రి పదవులు భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. ఈసారి మంత్రివర్గ విస్తరణలో కుల సమీకరణాల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి చోటు దక్కలేదని.. వచ్చేసారి ఆయనకు చోటు కల్పించే ప్రయత్నం చేస్తామన్నారు. మంత్రి పదవికి దక్కకపోవడంతో అసంత ృప్తికి గురైన మల్‌రెడ్డి రంగారెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేయనున్న విషయం తెలిసి మహేశ్ గౌడ్‌తోపాటు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం రాత్రి హుటాహుటిన మలక్‌పేట తిరుమలహిల్స్‌లోని ఆయన నివాసానికి వచ్చి బుజ్జగించారు. అనంతరం ఎమ్మెల్యే మల్‌రెడ్డితో కలిసి వారు మీడియాతో మాట్లాడారు. అధిష్ఠానం ఆదేశాల మేరకు మూడు స్థానాలతోనే క్యాబినెట్ విస్తరణ జరిగిందని మహేశ్ గౌడ్ చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని అధిష్ఠానానికి కూడా వివరించామన్నారు. రాష్ట్రంలోని 40 శాతం జనాభా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనే ఉంటుందని, భవిష్యత్తులో ఈ జిల్లాలకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ నిరుత్సాహానికి గురికాకుండా కాంగ్రెస్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

# మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గోదావరి నదిలో 6 గురు దుర్మరణం



**భూపాలపల్లి జూన్ 08 పల్లె వెలుగు:** వేసవి సెలవులు.. వివాహశుభకార్యం.. సరదాగా.. గడుపుదామనుకున్న యువ స్నేహితులంతా కలిశారు. ఈత రానప్పటికీ గోదావరి నదిలో స్నానం చేయాలని గోదావరి నదికి వెళ్లారు. గోదావరి నదిలో లోతును గమనించని యువకులు దిగుతూ ఒక్కొక్కరుగా లోపలికి వెళ్లారు. యువకుల సరదా వారి పాలిట మ ృత్యు శాపమైంది పలు కుటుంబాలకు శోక సంద్రాన్ని మిగిల్చింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడిగడ్డ బ్యారేజీలో శనివారం సాయంత్రం 6గురు యువకులు నీటి ప్రవాహంలో పడి గల్లంతయ్యారు. మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామానికి చెందిన పట్టి వెంకట స్వామి కుమారుడు పట్టి మధుసూదన్(18), పట్టి శివ మనోజ్(15) తోపాటు వెంకటస్వామి మేనల్లుడు తొగరి రక్షిత్ (13), అంబట్ పెల్లికి చెందిన మరో యువకుడు కర్నాల సాగర్ (16), మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన బొల్లెద్ల రామ్ చరణ్(17), అలియాస్ పండు, స్తంభం పల్లి(పిపి) గ్రామానికి చెందిన పసుల రాహుల్ తో పాటు పట్టి శివమణికంఠ శనివారం సాయంత్రం మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గోదావరి నదిలో సరదాగా స్నానం చేయడానికి వెళ్లారు. అందరూ యువకులు కావడంతో ముందు జాగ్రత్తగానే పత్తి వెంకటస్వామి స్వయంగా వీళ్లందరినీ ఆటోలో మేడిగడ్డ గారెలు తీసుకెళ్లారు గ్యారేజ్ ఎగువ ప్రవాహంలోని బ్లాక్ 3 వద్ద స్నానం చేస్తుండగా ప్రమాదవ శాత్తు నీటి ప్రవాహంలో యువకులంతా చిక్కుకున్నారు. ఎవరికి ఈ త రాకపోవడంతో క్రమంగా నీటిలో పరికి వెళుతూ కేకలు వేశారు అక్కడే ఒడ్డుపై ఉన్న శివమణికంఠ వెంకటస్వామి వారిని కాపాడేందుకు ప్రయత్నించారు సమయం గడిచిపోవడంతో నీటి ప్రవాహంలో మునిగిపోయారు. శనివారం సాయంత్రం ఈ సంఘటన జరిగింది. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సింగరేణి తోపాటు ఫైర్ పోలీస్ శాఖలకు చెందిన రెస్క్యూటివ్ ఘటనా స్థలానికి చేరుకొని శనివారం రాత్రి,ఆదివారం ఉదయం తీవ్రంగా గాలించారు. ఆదివారం మధ్యాహ్నం వరకు ఒక్కొక్కటిగా ఆరు మ ృత దేహాలను గోదావరి నుండి బయటకు తీశారు. ఐదు కుటుంబాలకు చెందిన ఆరుగురు బడుగు బలహీన వర్గాలకు చెందిన సామాజిక వర్గం కావడం ఒకే గతంలో ఆరుగురు మ ృత్యువాత పాడడంతో కుటుంబాల రోదనలు కన్నీటి పర్యంతం ప్రజలను తీవ్రంగా కలచివేసింది. ఈత కొట్టాలనే సరదా యువకుల పాలిట మ ృత్యోగ నిలిచింది ఆదివారం మ ృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం దాన సంస్కారాలు నిర్వహించారు మ ృతదేహాలు వెలికితీస్తున్నంత సేపు గోదావరి తీరంలో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంత మయ్యారు. పోలీసులు పూర్తిస్థాయిలో సహాయక చర్యలు నిర్వహించారు.

**మహదేవపూర్ ఆసుపత్రి లో పోస్టుమార్టం** గోదావరి నదిలో పడి మ ృతి చెందిన ఆరు మ ృతదేహాలకు మహాదేవపూర్ లోని సామాజిక ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పిఏ ఉక్కు ప్రవీణ్ కుమార్ పోస్టుమార్టం కిట్లు అందజేశారు. సహాయక ఏర్పాట్లు నిర్వహించారు.

# క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు..

**గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి..**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి జూన్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని క ృష? కాలనీ అంబేద్కర్ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-19 క్రికెట్ క్రీడా పోటీలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ద ృఢత్వానికి దోహద పడతాయని, క్రీడలతో యువతకు ఎంతో భవిష్యత్తు ఉందని తెలిపారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని, గ్రామీణ క్రికెటర్లనీ వెలుగులోకి తీసుకు వచ్చేందుకు ఆరు అంతర్ జిల్లాల అండర్- 19 క్రికెట్ పోటీలను ప్రారంభించడం జరిగిందన్నారు. కాగా నేటి నుండి హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాద్ జట్లు ఈ టోర్నమెంట్ లో పాల్గొనను ఉన్నాయని తెలిపారు. క్రీడాకారుల సంక్షేమంకై ఈ ప్రభుత్వం ఎన్నో నూతన పథకాలు ప్రవేశ పెడుతుందని, యువత దినచ ర్యలో ఏదో ఒక క్రీడనీ అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి చాగంటి శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి సిరిమల్లె శ్రీనివాస్, అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రాజు కుమార్,మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్,ముంజాల రవీందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పిప్పాల రాజేందర్, తోట రంజిత్ తదితరులు పాల్గొన్నారు.


# 20న ఎల్బీ స్టేడియంలో యోగా వేడుకలు



**బర్కత్‌పుర, జూన్ 8పల్లె వెలుగు** యోగా ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐక్యరాజ్య సమితి జూన్ 21ని అంతర్జాతీయ యెగా దినోత్సవంగా ప్రకటించి పదేళ్లు నిండుతున్న సందర్భంగా ఈ నెల 20న ఎల్బీ స్టేడియంలో యోగా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. యోగా వేడుకలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని అన్నారు. 20న ఉదయం 5 గంటలకు నిర్వహించే వేడుకల్లో అందరూ భాగస్వాములు కావాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో యోగా వేడుకల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని ప్రకటించి 50 ఏళ్లు నిండుతున్న సందర్భంగా నాటి చీకటి రోజుల వాస్తవాలను, ప్రజలు పడిన ఇబ్బందులను నేటి యువతకు తెలియజేయడానికి విస్త ృతంగా సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమర్జెన్సీని వ్యతిరేకించిన జాతీయ వాదులను ప్రభుత్వం చిత్రహింసలకు గురిచేసి జైల్లో పెట్టిందని, ఆ చీకటి రోజులను ప్రజలు నేటికీ మరచిపోలేదని చెప్పారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 11 ఏళ్లు నిండుతున్న సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కళకళలాడుతున్న మ ృగశిర కార్తే

**పల్లె వెలుగు న్యూస్ (ఆమనగల్లు):** మ ృగశిర కార్తె సందర్భంగా ఆమనగల్లు పట్టణం ఆదివారం చేపల అమ్మకాలు జోరుగా సాగాయి. మ ృగశిర రోజు చేపలు తినడం ఆనవాయితీ కావడంతో వ్యాపారులు చేపలను ఎక్కువ మొత్తంలో తీసుకొచ్చి విక్రయించారు. ఆమనగల్లు మండల కేంద్రంలోని చేపల మార్కెట్‌లో కొనుగోలుదారులతో కిటకిటలాడింది. చేపలను కొనుగోలు చేసేందుకు జనం ఆమనగల్లు మండలం నుంచే కాకుండా పక్క మండలాల నుంచి కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. వ్యాపారులు ఇదే అదునుగా భావించి చేపల ధరలు అమ్మకం పెంచేశారు. చేపల రకాలను బట్టి ధరను రూ.250 నుంచి రూ. 400 వరకు పెంచిన పెద్ద సంఖ్యలో విక్రయించారు.



# ఘనంగా జన్మదిన వేడుకలు

**పల్లె వెలుగు న్యూస్ (ఆమనగల్లు):** ఆదివారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ఎస్ యుఐ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కెవెన్ఆర్ వ్యవస్థాపక సేవాదళం అధ్యక్షులు మెకానిక్ బాబా ఆధ్వర్యంలో వారిని శాలువాతో సత్కరించి, వారి చేతుల మీదిగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్ అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఎంతో సంతోషించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, కేవెన్ఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, మాజీ వార్డు సభ్యులు జంతుక అల్లాజీ, ఆమనగల్ మండల అసోసియేషన్ అధ్యక్షులు వస్పుల మహేష్, సురేష్ నాయక్, కొండల్ రెడ్డి, అనిల్, మసూమ్, విజయ్, శివ, తదితరులు పాల్గొన్నారు.



# నేడు కాచిగూడ స్టేషన్‌లో ఫసాడ్ లైటింగ్ ప్రారంభం

కాచిగూడ రైల్వే స్టేషన్‌లో దాదాపు రూ.2.23 కోట్లతో ఏర్పాటు చేసిన ఫసాడ్ లైటింగ్ వ్యవస్థను సోమవారం సాయంత్రం 6 గంటలకు కిషన్‌రెడ్డి జాతికి అంకితం చేస్తారని స్టేషన్ డైరెక్టర్ బాలాజీ తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 785 లైట్లతో స్టేషన్ సముదాయం చూడముచ్చట గొలుపుతుందని చెప్పారు. స్టేషన్ ప్రారంభమై 109 ఏళ్లు పూర్తయ్యాయని బాలాజీ వెల్లడించారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**నేడు సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్) నిర్వహణ ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437 డీఆర్వో విశ్వేశ్వర నాయుడు**

**కడప, చీఫ్ బ్యూరో జూన్ 08 పల్లె వెలుగు** : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

**సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ** : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పిజిఆర్ఎస్ ) ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి లి%వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ %(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్ )" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారులి. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:** డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

# మూల పెద్దమ్మ దేవర వేడుకలు





## పోలీసులు గట్టి బందోబస్తు

**ఆళ్లగడ్డ. జూన్ 08 . (పల్లె వెలుగు):** ఆదివారం దబ్బు గోవిందిన్నె గ్రామం లో పెద్దమ్మ దేవర నేపథ్యంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపియస్ ఆదేశాలతో, ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.గ్రామం లో ప్రశాంత వాతావరణం ఉండే విధంగా చర్యలు చేపట్టారు.ట్రాఫిక్ క్రమబద్ధీకరణ , పార్కింగ్ స్థలాల కేటాయింపు,నేరాల నియంత్రణలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ డ్రోన్ ద్వారా ఆలయ పరిసరాలను పర్యవేక్షించారు, డ్రోన్ కెమెరా లతో కట్టు దిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయడమైనది.

## పెద్దమ్మ తల్లి అందరూ చల్లగా ఉండేలా దీవించు

### ఆళ్లగడ్డ వైసిపి నాయకుడు భూమా కిషోర్ రెడ్డి

**దొర్నిపాడు జూన్ 8 పల్లె వెలుగు** దబ్బ్యా గోవిందిన్నే గ్రామంలో కొలువుదీరి కొలిచేవారికి కొంగు బంగారంల కొలువైనమూల పెద్దమ్మ తల్లి ,ప్రజలందరూ పాడిపంటలతో చల్లగా ఉండాలని దీవించు అంటూ ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ నాయకుడు భూమా కిషోర్ రెడ్డి అమ్మవారిని వేడుకున్నారు, ఆదివారం దొర్నిపాడు మండలంలోని గోవింది



న్నేగ్రామంలో కొలువుదీరిన మూల పెద్దమ్మ తల్లిని దర్శనం చేసుకుని ఆమె ఆశీస్సులు పొందేందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సంవత్సరాల తర్వాత జరిగే పెద్దమ్మ తల్లి దేవరను రాజకీయం చేయకుండా సజావుగా జరిగేలా చూడాలనిఆ తల్లిని కోరుకుంటున్నా అన్నారు పవిత్రమైన దేవాలయాలకు వచ్చినప్పుడు రాజకీయాలను గురించిమాట్లాడకూడదు అనుకున్నాను ,కానీ ఇక్కడ ఉన్న నాయకులు చేస్తున్న తీరును చూసి మాట్లాడుతున్నాను అన్నారు,వెన్నుపోటు అంటున్న టిడిపి నాయకులకుఅసలైన వెన్నుపోటు కుబ్రాండ్ అంబాసిడర్ అంటే చంద్రబాబు నాయుడు అన్నారు, ప్రజలకు ఎన్నికల లో ఇచ్చిన హామీలను గాలికి వదిలేయకుండా నెరవేర్చేలాకూటమి నాయకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని అమ్మవారిని కోరుకుంటున్నాను అన్నారు,వైసీపీ పార్టీలో గెలిచి టిడిపి పార్టీలో చేరిన ప్రస్తుత ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వెన్నుపోటు రాజకీయంగురించి మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు, ప్రజలకు వెన్నుపోటు పొడవకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన వారికి హితంపలికారు ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

"షైనింగ్ స్టార్స్" పేరిట విద్యా పురస్కారాలు ..

## 2024 - 25 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు జిల్లా స్థాయి అవార్డులు, నగదు పురస్కారాలు..

### విద్యార్థుల ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం...

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం చీఫ్ బ్యూరో: జూన్ 8, పల్లె వెలుగు** టెన్త్, ఇంటర్ విద్యార్థులను అన్నివిధాలుగా ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు సోమవారం భీమవరం ఏ ఎస్ ఆర్ సాంస్కృతిక కేంద్రం నందు ఉదయం జరగనున్న షైనింగ్ స్టార్స్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.



పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులను విద్యార్థులను మరింతగా ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని ఇందులో భాగంగా 2024 - 25 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులను ఇవ్వాలని ప్రభుత్వం నిర?యించినట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా పశ్చిమగోదావరి జిల్లాలో కూడా ఉత్తమ ప్రతిభ పాటవాలు కనబరిచిన విద్యార్థులకు సోమవారం ఉదయం జిల్లాలోని కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, తదితర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డును అందించి అభినందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల మరియు ఇంటర్ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అవార్డుల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన వారిని 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం ద్వారా సన్మానించి, పురస్కారం చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన వారిలో మండలం నుండి 6 మంది ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేసి అవార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 20 మండలాల నుండి 119 మంది పదో తరగతివిద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని, అదేవిధంగా జిల్లాలోనిప్రభుత్వ కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన 34 మంది విద్యార్థిని, విద్యార్థులను ఎందుకు చేయడం జరిగిందని, వీరందరికీ సర్టిఫికెట్, మెడల్, రూ.20 వేలు చెక్ రూపంలో అందజేసి అభినందించడం జరుగుతుందన్నారు. రేపు సోమవారం ఉదయం 9.00 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు పాల్గొంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## యువతకు స్పోర్ట్స్ కీట్లు పంపిణీ చేసిన డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు

**పాములపాడ జూన్ 8 (పల్లె వెలుగు-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో అంతర్జాతీయ సమాజ సేవకుడు %డ% సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు యువకులకు వాలీబాల్ కిట్లు,క్యారమ్ బోర్డ్ లను ఉచితముగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడలు యువతకు చాలా ముఖ్యమైనవనీ ఇవి ఉత్సాహాన్ని,



ఉల్లాసాన్ని, మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. మానవ శరీరానికి క్రీడలు వ్యాయామంలాగా పని చేస్తాయని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా క్రీడల్లో పాల్గొని, మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని యువతకు సందేశం ఇచ్చారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధికి తోడ్పడాలని మీకు అన్ని విధాలుగా తోడుగా ఉంటానని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, రాజేష్,బోనపల్లె వినయ్,యువరాజు,భాస్కర్,చంద్ర,ప్రసాద్,స్వాములు,జనసేన శేషు,సంజీవ రాజు,శ్రీధర్,సుమన్,నాగరాజు, వసంత్,నాగేశ్వరావు,యోసేపు, శ్యాము,రాజు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ దేవరకు వచ్చే భక్తుల కోసం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

**దొర్నిపాడుజూన్ 8 పల్లె వెలుగు** దొర్నిపాడు మండలంలోని డబ్ల్యా గోవిందిన్నేగ్రామంలో కొలువుదీరిన మూల పెద్దమ్మ తల్లి దేవరకు వచ్చే భక్తులకు, ప్రజలకు దాహం తీర్చేందుకు చల్లని మజ్జిగ చలివేంద్రాన్ని చాకరాజు వేములగ్రామానికి



చెందిన కుమ్మరి రాముడు ,లక్ష్మణులు ప్రజల కోసం గోవిందిన్నే గ్రామానికి వెళ్లే దారిలో చెట్టు కింద ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిని దర్శించుకొని వచ్చే భక్తులు ఎండ వేడిమికి తట్టుకోలేక దాహంతో ఉంటారనేఉద్దేశంతో గత ఎన్నో ఏళ్లుగా ఈ మజ్జిగ చలివేంద్రాన్నిఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు 8 9 10 మూడు రోజులు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు ఈ కార్యక్రమంలో భూషణం, బాలదాసు ,శంకరయ్య ,చరణ్ ప్రశాంత్ ,ప్రవీణ్, పవన్ ,జగన్ భరత్ ,గురుశివ , బాబయ్య,తదితర విద్యార్థులు పాల్గొన్నారు

## వికసిత కృషి సంకల్ప అభియాన్ పై రైతులకు అవగాహన కార్యక్రమం-:

**పాములపాడు జూన్ 8 (పల్లె వెలుగు ):-** పాములపాడు మండల పరిధిలోనీ, లింగాల ఇస్కాల గ్రామాలలో వికసిత కృషి సంకల్ప అభియాన్ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన సంస్థ శాస్త్రవేత్త లు డాక్టర్ సుధాకర్ రైతులకు భూసార పరీక్షలు



ఎరువులు వాడడంపై పశువుల ఎరువులు, పచ్చిరొట్టి ఎరువులు, కానీ పశువుల ఎరువు దిగుబడిలో రోగ నిరోధక శక్తి పెంచడానికి ఎంతగానో ఉపయోగపడతాయని రైతులకు సలహాలు, సూచనలు చేశారు. చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. కేంద్ర వ్యవసాయ శాఖ అధికారి హేమలత పంట మార్పిడి, మొక్కజొన్న, మినుములు, కంది పంటలలో చీడ పీడల నివారణ చర్యల గురించి, వాటి తట్టుకునే విత్తన రకాలను గురించి తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఫనీశ్వర్ రెడ్డి, ఏఈఓ-మద్దిలేటి, వ్యవసాయ శాఖ సిబ్బంది, లింగాల ఉప సర్పంచ్ రంగస్వామి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 11న రాజీవ్ మార్గ్ లో "పాత్రికేయులకు యోగా శిక్షణ"..!!

### పాత్రికేయులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

**కడపచీఫ్ బ్యూరో, జూన్ 8: నంది పత్రిక** కడప లోని రాజీవ్ పార్కు ఎదురుగా రాజీవ్ మార్గ్ లో ఈ నెల 11వ తేదీన నిర్వహించే యోగా కార్యక్రమంలో ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. "యోగాంధ్ర- 2025" మాసోత్సవాల్లో భాగంగా.. మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు జరిగే?? యోగా శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేకించి జూన్ 11వ తేదీ బుధవారం ఉదయం 6 గం?? నుండి 8 గం??ల వరకు ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా, డెస్క్ జర్నలిస్టులకు యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు సంబంధించిన జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు హాజరై .. అంతర్జాతీయ యోగా మాసోత్సవ వేడుకలను విజయవంతం చేయాలన్నారు. ప్రతిఒక్కరూ యోగా ఆవశ్యకతను తెలుసుకుని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలన్నారు.

## జీనియస్ సంకేతాలతో పిల్లలు:

### -ఈలక్షణాలు వారు మేధావి అని సూచిస్తాయి.

**మంత్రాలయం జూన్ 08 (పల్లె వెలుగు ప్రతినిధి)** మీబిడ్డ మేధావి అయితే, మీరు ఈ 5సంకేతాలను చూస్తారు. మీబిడ్డ చాలా తిరుగుతూ ఉంటే, ప్రతిదానినీ తాకుతూ ఉంటే. దీని అర్థం పిల్లవాడు చాలా చురుకుగా ఉంటాడు. అతనికి తిరగడం అంటే మక్కువ, అశాంతి, విషయాలు తెలుసుకోవాలనే ఉత్సుకత ఉంటాయి. ఈవిషయాలు అలాంటి పిల్లలు తెలివైన వారని మరియు ప్రతిదీ తెలుసు కోవాలనే



ఆసక్తిని కలిగి ఉంటారని సూచిస్తున్నాయి. వారు వినరు. వారు ఏదైనా పని చేస్తుంటే, వారు వినరు. అతను వినకపోవడం వల్ల మీరు చిరాకు పడుతున్నారు. దీని అర్థం అతను చాలా దృష్టి కేంద్రీకరించి ఉంటాడు, అతను ఏపని చేసినా, అతను దానిని చాలా దృష్టి మరియు అంకిత భావంతో చేస్తాడు. ఇది మంచి సంకేతం. వారు చాలా కథలు కంటారు.ఇది సృజనాత్మకతకు సంకేతం. మీరు వారిని ఏదైనా అడిగితే, వారు వెంటనే ఏదైనా కథను తయారు చేస్తారు లేదా వెంటనే సమాధానం ఇస్తారు. ఈసంకేతాలు మీ బిడ్డ సృజనాత్మకంగా ఉంటాడని చూపిస్తాయి, ఇది మంచి సంకేతం. వారు చాలా బాగా సమర్థించు కుంటారు. తమను తాము రక్షించుకోవడానికి వారికి ప్రతిదీ ఉంది. అతను ఏపరిస్థితిలోనైనా తనను తాను రక్షించుకోగలడు, ఇది మంచి అలవాటు. అతను ప్రతిదీ స్వయంగా చేస్తానని పదే పదే చెబుతాడు. అతను ప్రతిదీ స్వయంగా నిర?యిస్తాడు, ఇదిమంచి సంకేతం మరి. ఇలాంటి పిల్లలకు చేయూతనిస్తే వారు ఉజ్వల భవిష్యత్తును అందుకుంటాడు

## దేవరగట్టులో ప్రత్యేక పూజలు

**హొళగుంద. పల్లె వెలుగు జూన్ 08** దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు గిరి స్వామి, మనోహర్ స్వామి తెలిపారు. తెల్లవారు జాము నుండే స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అయిన జలాభి షేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చన, బండారు చందన



అభిషేకం తో పాటు ఆకుపూజ నిర్వహించి పూలమాల లతో స్వామి, అమ్మవార్లను అలంకరించారు, భక్తులు సాష్టాంగ నమస్కారం చేస్తూ మహిళలు ప్రతి మెట్టుకు ఒక్కో టెంకాయ కొడుతూ, పూలు పెడుతూ, కర్పూరం, బండారు, కుంకుమ అంటిస్తూ గిరిపైకి ఎక్కి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకు ని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## పెద్ద కంబలూరు గ్రామంలో హెూరాహెూరీగా బండలాగుడు పోటీలు.

**రుద్రవరం. జూన్ 08 పల్లె వెలుగు :** మండలంలోని పెద్దకం బలూరు గ్రామంలో ఆదివారం హెూరాహెూరీగా వృషభరాజములకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. గ్రామంలో ఉన్న సిఎస్ఐ చర్చి 20వ వార్షికోత్సవ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పందెములు నిర్వహించారు. ఇందులో భాగంగా వ



ృషభరాజములకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఇందులో 15 జతల వృషభరాజములు పోటీలో పాల్గొన్నాయి. ఇందులో గెలుపొందిన వృషభరాజములకు మొదటి బహుమతి రూ40 వేలు, రెండవ బహుమతి రూ 30,000 ,మూడో బహుమతి రూ 20000,నాలుగవ బహుమతి రూ 10,000, ఐదో బహుమతి రూ. 5000,ఆరో బహుమతి రూ3000 చొప్పున గెలుపొందిన వృషభరాజములకు నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు. అలాగే గాడిదలకు ఇసుక సంచి మోసే పందెము, ట్రాక్టర్ రివర్స్ పందెం, బైక్ స్లో పందెములు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా చెక్కభజన కార్యక్రమాన్ని, డ్రామా నిర్వహించారు. ఉత్సవాలను తిలకించడానికి వచ్చిన వారికి భోజన వసతి కల్పించారు.

## పట్టణంలో దోమల నివారణ చర్యలు చేపట్టాలి:సిపిఎం

**ఆత్మకూరు జూన్08 పల్లె వెలుగు,** పట్టణంలోని 24 వార్డులలో ప్రజలపై దోమలు దండయాత్ర చేస్తున్నాయని దోమలను అరికట్టేందుకు నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్,పట్టణ నాయకులు ఏ. సురేంద్ర, వీరన్న లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణం చుట్టు పక్కల గుండ్ల కమ్మ వాగు, పీతిరి వాగులు తో పాటు పట్టణం లోని అన్ని వీధుల్లో డ్రైనేజీలలో, రోడ్లపై నిల్వ ఉన్న చెత్తాచెదారం పేరుకు పోయి మురికి నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు అక్కడ నివాసం చేస్తూ రాత్రి అయిందంటే ఆత్మకూరు పట్టణమంతా దోమల వ్యాపించి మనుషులను ఇంటి




నుంచి బయటకు రానీయకుండా దాడి చేస్తున్నాయని వీటి వల్ల ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారని వీటిని అరికట్టడంలో మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం గా వ్యవరించడం పట్ల ప్రజారోగ్యం ఎలా కాపాడతారని వారు ప్రశ్నించారు మున్సిపల్ అధికారులు వార్డులలో కాలువలను శుభ్రం చేయడంలో అలాగే కాలువల లో బ్లీచింగ్ పౌడర్ కానీ హై పో ద్రావణాన్ని పిచికారి చేయడంలో అలాగే రాత్రిపూట ఫాంగింగ్ చేయడంలో పూర్తిగా వైపల్యం చెందారని దీనివల్లనే దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయని వారు తెలిపారు వెంటనే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని వాగులలో, డ్రైనేజీ లలో రోడ్ల పై చెత్తను శుభ్రం చేసి కాలువలో హై పో ద్రావణం పిచికారి బ్లీచింగ్ చల్లడం ఫాంగింగ్ చేసి పట్టణ ప్రజలను అంటురోగాలు విష జ్వరాల బారిన పడకుండా కాపాడాలని, అలాగే పట్టణంలో ఏ వీధికి వెళ్ళినా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని కుక్కల భారినుంచి కూడా ప్రజలను కాపాడాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీగా వారు కోరారు.

# జిల్లాలో పర్యాటక ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు స్మృతి వనం వద్ద రేపు 9వ తేదీ ఉదయం 5.30 గంటలకు యోగా కార్యక్రమం

**యోగా గురించి అవగాహన పెంచేందుకు రేపు 9వ తేదీన ఉదయం 7.00 గంటల నుంచి 8.00 గంటల వరకు యోగా ర్యాలీల నిర్వహణ జిల్లాలోని ప్రతి గ్రామ, వార్డు, హాబిటేషన్ల స్థాయిలో, అన్ని నివాస ప్రాంతాలలో ర్యాలీలు విజయవంతంగా నిర్వహించాలి జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనేలా అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరంచీఫ్ బ్యూరో: జూన్ 8, పల్లె వెలుగు** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పర్యాటక ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు స్మృతి వనం వద్ద రేపు 9వ తేదీన నిర్వహించే యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు యోగ పై విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లాలోని నాలుగు పర్యాటక ప్రదేశాలను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగిందని, ఇప్పటికే వశిష్ట గోదావరి వలందల రేవు వద్ద, ఆచంట వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో యోగా కార్యక్రమాలను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. రేపు భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి వనం వద్ద యోగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే నాలుగవ కార్యక్రమాన్ని జూన్ 16న పేరుపాలెం బీచ్ లో నిర్వహించుకోనున్నట్లు తెలిపారు. అదేవిధంగా జూన్ 21న జరిగే యోగాంధ్ర కార్యక్రమం మరియు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సోమవారం రేపు తొమ్మిదో తేదీన అన్ని గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలలో ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా సోమవారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగాపై ర్యాలీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సచివాలయ స్థాయిలో సచివాలయ ఉద్యోగులు ఆ సచివాలయం పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు యోగా గురించి అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీలను నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ యోగాని ప్రాక్టీస్ చేయాలని వారికి తెలియజేయడం జరుగుతుందన్నారు. యోగా ర్యాలీలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి



వనం వద్ద నుండి జిల్లాస్థాయి మాస్ ర్యాలీ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఈ ర్యాలీలో, ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు జిల్లాఅధికారులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని 'మాస్ ర్యాలీని' మరియు 'జిల్లా స్థాయి యోగా కాంపిటీషన్ల' ను విజయవంతం చేయాలన్నారు.

## జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి.



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 8** రైల్వే కోడూరు జనసేన పార్టీ మహిళ సర్పంచ్ కారుమంచి సంయుక్త నివాసంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర మాదాసు మురళి మర్యాద పూర్వకంగా ఆయన కలిశారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జూన్ జూలై లోపు పార్టీలో కష్టపడే వారికి కమిటీల్లో ప్రాధాన్యత కల్పిస్తారని, నామినేటెడ్ పోస్ట్ పూర్తిస్థాయిలో కేటాయిస్తారని.. పార్టీ పటిష్ట పరుస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి చేరుస్తూ వాటిని పరిష్కారం అయ్యేలా ప్రతి ఒక జనసేన పార్టీ కార్యకర్త కృషి చేయాలనీ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర తెలిపారన్నారు అన్నారు. ఆయనతో భేటీ అయిన వారిలో జనసేన పార్టీ నాయకులు పగిడాలా చంద్రశేఖర్, రాముడు, మైసూర్ వారి పల్లి సర్పంచ్ సంయూక్త తదితరులు ఉన్నారు

## వృద్ధాశ్రమాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు



**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో 8 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నాటికి రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మందికి యోగాసనాలు నేర్పించాలనే లక్ష్యంతో నెల రోజుల పాటు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోంది. ఇదే విధంగా ఎన్టీఆర్ జిల్లాలో కనీసం పది లక్షల మందికి యోగాను నేర్పించేందుకు గ్రామ, వార్డు సచివాలయం స్థాయిలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి వర్గాన్ని యోగాంధ్రలో భాగంచేసే లక్ష్యంతో థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భారతదేశ వారసత్వ సంపద అయిన యోగాను సమాజంలోని ప్రతి వర్గానికి చేరువచేసేందుకు రోజుకో వర్గ ప్రజలతో థీమ్ యోగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆయుష్ శాఖ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ, నందిగామ, తిరువూరు డివిజన్‌లోని వివిధ వృద్ధాశ్రమాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు జరిగాయి. విజయవాడ సీతారాంపురంలోని మమత సీనియర్ సిటిజన్ హోమ్, కేవీ కండ్రికలోని వృద్ధాశ్రమం, గుణదలలోని అమ్మా ఓల్డేజ్ హోంలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. ట్రైనర్లు యోగా విశిష్టత గురించి వివరించడంతో పాటు వయోవృద్ధులతో యోగాసనాలు అభ్యసింపజేశారు. సరళ యోగాసనాల ద్వారా ప్రతినిత్యం ఆరోగ్యంగా కొత్త ఉత్తేజంతో ఎలా ఉండొచ్చో వివరించారు. ప్రతిరోజూ తమ దినచర్యలో యోగా, ధ్యానాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.కామరాజు, ఆయుష్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పోరంకి శ్రీనివాసనగర్లో శ్రీ శ్రీ శ్రీ కోదండ రామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష‘ సందర్బంగా

# ప్రత్యేక పూజలు చేసి వస్త్రాలు సమర్పించిన: మంత్రి కొలుసు పార్థసారది

**ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తా: మంత్రి కొలుసు పార్థసారధి**

**నూజివీడుచీఫ్ బ్యూరో:జూన్:8 పల్లె వెలుగు** పోరంకి శ్రీనివాస నగర్లో నూతసంగా నిర్మించిన శ్రీ కోదండ రామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష‘ సందర్బంగా రాముల వారిని దర్శించుకొని రాముల వారికి ప్రత్యేక పూజలు చేసిన, రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, మొదటిగా నగర పెద్దలు భక్తులు,చిన్నారులు,వేద పండితులు, భాజా భజంత్రీలు, మేల,తాలాలతో మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికిన పెద్దలు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరాముల వారికి మొక్కు చెల్లించిన అనంతరం భక్తులను ఉద్దేశించి మంత్రి వర్యులు మాట్లాడుతూ, శ్రీ రాముని దయతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు, పాడి పంటలతో ప్రజలంతా సంతోషంగా జీవించాలని మంత్రి పేర్కొన్నారు,రాముల వారిఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు.

రాముల వారి ఆశీస్సులతో పోరంకి ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని రామునికి ప్రార్థించానన్నారు, గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే బాధ్యత నాది అన్నారు,వచ్చే ఏడాది రాముని వారి సన్నిధి మరింత అభివృద్ధి చేస్తామన్నారు, త్వరలో రాముల వారి సన్నిధిని సకల సదుపాయాలు, సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు, అర్హులైన అందరికి సంక్షేమ ఫలాలు అందించే బాధ్యత నాది అన్నారు, రాముల వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు, ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. నియోజకవర్గ ప్రజలు, జిల్లా ,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకట్లు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు రాముల వారి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు



వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో పోరంకి శ్రీ నగర పెద్దలు, కూటమి తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు , భక్తులు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు ప్రమాణ స్వీకరాన్ని విజయవంతం చేయండి

**వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా హాలహర్వి దుబ్బన్న (దావీదు)**



**ఎమ్మిగనూరు,జూన్ 08( పల్లె వెలుగు:** ఎమ్మిగనూరు శాసనసభ సభ్యులు బీవీ జయ నాగేశ్వరరెడ్డి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా హాలహర్వి గ్రామానికి చెందిన నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు దావీదు పేరును ప్రతిపాదించారు.సోమవారం ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హాలహర్వి దావీదు తెదేపా శ్రేణులకు పిలుపునిచ్చారు.ఆదివారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నన్ను ఎన్నుకున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఎమ్మిగనూరు, గోనెగండ్ల,నందవరం మండల సీనియర్ నాయకులు,గ్రామ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని దళితులకు పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందని గతంలో నియోజకవర్గ టిడిపి ఎస్సి సెల్ అధ్యక్షులు గా ఎన్నుకున్నారని మరియు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# బనగానపల్లెలో పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి





**బనగానపల్లె. జూన్ 08 . (పల్లె వెలుగు):** బనగానపల్లె పట్టణంలోని పాత బస్టాండ్ వీధిలో డ్రైనేజీ నిర్మాణ పనులను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు.డ్రైనేజ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మంత్రి

ఆదేశిం చారు.ఈ సందరరేగా డ్రైనేజీ నిర్మాణంలో అధికారులకు పలు సూచనలు, సలహాలు మంత్రి చేశారు.బనగానపల్లి పట్టణంలో ముస్లిం సోదరుల కోసం చేపట్టిన షాది ఖానా భవన నిర్మాణ పనులను మంత్రి పరిశీలిం చారు.షాది ఖానా భవనం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.





## ఈ నెల 9వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ .....

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 8 పల్లె వెలుగు** ఈ నెల 9వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## రసవత్తంగా బండలాగుడు పోటీలు

**సిద్దవటం పల్లె వెలుగు జూన్ 8** మండలంలోని మాధవరం-1 పంచాయతీ పరిధిలో ఉన్న %ాఖ=% నగర్ ఎస్సీ కాలనీలో వెలసిన శ్రీ అంకాలమ్మ అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవ భాగంగా ఆదివారం వృషభ రాజములచే నిర్వహించిన బండలాగుడు పోటీలు రసవత్తరంగా జరిగాయి.ఈ పోటీల్లో మొదటి బహుమతి రూ. 50 వేలు వైయస్సార్ జిల్లా చాపాడు మండలం రాజువారి పేట గ్రామానికి చెందిన లింగారెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఎడ్లు గెలుపొందాయి. రెండవ బహుమతి రూ.30వేలు కడప రూక వారిపల్లె గ్రామానికి చెందిన బొజ్జ విద్య ఓబుల్ రెడ్డి ఎడ్లు, మూడవ బహుమతి రూ.20 వేలు బద్వేల్ మండలం కుమ్మరి కొట్టాలకు చెందిన వినుకొండ రఫీ, వల్లూరు మండలం శీతోరుపల్లి గ్రామానికి చెందిన చందా ప్రణీత్ కుమార్ రెడ్డి ఎద్దు సంయుక్తంగా పోటీలో పాల్గొని సాధించారు. నాలుగో బహుమతి అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం వరదాయపల్లి గ్రామానికి చెందిన దత్త శ్రీరాములు ఎద్దులు రూ.10వేల రూపాయలను గెలుచుకున్నారు.ఈ బహుమతులను మొదటి బహుమతి రూ.50 రాజంపేట పార్లమెంటు జనసేన సమన్వయకర్త అతికారి కృష?,రెండవ బహుమతి ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య రూ.30 వేలు,మూడో బహుమతి టిడిపి పార్లమెంట్ వాణిజ్య అధికార ప్రతినిధి చలపాటి చంద్ర రూ.20 వేలు,నాలుగో బహుమతి జనసేన కూటమి యువనేత దేరంగుల శ్రీకాంత్ రూ.15 వేలు బహుమతులను అమ్మవారి గుడి వద్ద అందజేశారు.



# ఐక్యతతో టిడిపి ని బలోపేతం చేద్దాం



**సిద్ధవటం తెలుగు తమ్ముళ్ల ఐక్యత రాగం.**

**సిద్ధవటం పల్లె వెలుగు జూన్ 8** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో టిడిపిని బలోపేతం చేసేందుకు కలసికట్టుగా పనిచేస్తామని సిద్ధవటం తెలుగు తమ్ముళ్లు ఐక్యత రాగం పాడారు. ఆదివారం సిద్ధవటం లో ఏర్పాటు చేసిన సమావేశంలో అందరూ ఏకతాటిపైకి వచ్చి ఇకపై సిద్ధవటం మండలంలో వర్గాలు విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో పనిచేస్తూ అభివృద్ధితోపాటు సమస్యలను పరిష్కరించుకుంటూ వైసిపి కుట్రలను తిప్పికొడతామని వారు తెలియజేశారు. గతంలో ఎవరు ఎక్కడ ఉన్నా అందరూ తెలుగుదేశం విదేయలేనని, కావున తెలుగుదేశం బలోపేతమయి నియోజకవర్గంలో వైసీపీని కనపడకుండా చేయాలంటే అందరూ ఐక్యతగా ఉండాలని అందుకే తాము ఇకపై ఒక్కటై ఏకతాటిపై నడుస్తామని వారు తెలియజేశారు. ఈ సందరరేగా చమర్తి మాట్లాడుతూ తెలుగు తమ్ముళ్లు ఒక్కతాటిపై నడిస్తే తెలుగుదేశాన్ని ఎదుర్కోవడం ఎవరి తరం కాదని, అందుకే తెలుగుదేశం నాయకుల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవాలని ప్రతిపక్ష పార్టీలు చూస్తుంటాయని, వారి ఎత్తుగడలు చిత్తు కావాలంటే తెలుగు తమ్ముళ్లు అందరూ ఒక్కతాటిపై నడుస్తూ చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, గ్రామాలను అభివృద్ధి చేసుకుంటూ, సమస్యలను పరిష్కరించుకోవాలని, అందుకు తాను ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటానని తెలియజేశారు. వైసిపి గత ప్రభుత్వంలో చేసిన అక్రమాలు అవినీతి బయటపడకుండా ఉండాలంటే తెలుగు తమ్ముళ్ల మధ్య చిచ్చుపెట్టి కొంతమంది బయటపడాలని చూస్తున్నారని,కానీ తెలుగుదేశం కుటుంబాన్ని చీల్చడం అంత సులువు కాదని, త్వరలోనే వైసీపీ నాయకులకు తగిన బుద్ధి చెప్పేలా రాజంపేటలో టిడిపి జెండా రెపరెపలాడేలా తెలుగు తమ్ముళ్లు సిద్ధమవ్వాలని వారు తెలియజేశారు. అనంతరం మాధవరం లోని చేనేత కుటుంబాలను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మగ్గం పనితీరులను, ప్రస్తుతం చేనేతల పరిస్థితులను తెలుసుకొని తప్పనిసరిగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే సీనియర్ నాయకుల ఇంటికి వెళ్లి వారి బాగోగులు తెలుసుకొని తప్పనిసరిగా ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు న్యాయం జరిగేలా అండగా ఉంటామని, భవిష్యత్తులో తెలుగుదేశానికి మద్దతుగా ఉన్న ప్రతి కార్యకర్తకు నాయకునికి సముచిత స్థానం కల్పిస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి యువ నాయకులు దారపునేని రాజా నాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగమణి రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు చెంచయ్య నాయుడు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు, రాజశేఖర్ యాదవ్, చిన్నం సుబ్బరాయుడు, కుప్పాల వెంకటసుబ్బయ్య, అవ్వారు రాజారాం, జింక శివ, కొండవీటి సింహం, శ్రీనివాసులు, ఉప్పరపల్లి శివ, నాగభూషణం నాయుడు, వై శ్రీనివాసులు, అయ్యప్ప నాయుడు, జె సుబ్బారెడ్డి, మల్లు వెంకటసుబ్బారెడ్డి, పి సుబ్బరాయుడు, బండి ఓబులేసు, జి ఓబులేసు, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు

# ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థిని దారుణ హత్య

**అనంతపురం జిల్లా జూన్ 8 పల్లె వెలుగు ప్రతినిధి** అనుమానాస్పద స్థితిలో ఇంటర్ విద్యార్థిని కాలి చనిపోయింది. కాలిన గాయాలతో మ ృతి చెందిన విద్యార్థి మ ృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ పరిధిలోని మణిపాల్ స్కూల్ సమీపంలో ఘటన చోటుచేసుకుంది. నాలుగైదు రోజులు కిందట కూతురు కనిపించడం లేదని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. నేడు విగతజీవిగా కూతురు మ ృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. అనుమానాస్పదంగా మ ృతి చెందిన ఇంటర్ విద్యార్థిని తన్మయిగా పోలీసులు గుర్తించారు. నగరంలోని రామక ృష? నగర్ కు చెందిన ఇంటర్ ఫస్టియర్ విద్యార్థిని తన్మయి వారం రోజుల క్రితం అద ృశ్యం అయింది. నగర శివారులోని మణిపాల్ స్కూల్ వెనుక అనుమానాస్పదంగా తన్మయి మ ృతి చెందింది. తన్మయి ఎలా చనిపోయింది అనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. తలపై బలమైన గాయాలు తగలడం వల్ల తన్మయి చనిపోయిందని, తరువాత పెట్రోల్ పోసి నిప్పు అంటించారని తెలిపారు. గుర్తుపట్టలేని విధంగా తన్మయి డెడ్ బాడీని గుర్తించారు.

**అతడిపై అనుమానం ఉందని చెప్పినా..** విద్యార్థిని తన్మయి తండ్రి లక్ష్మీపతి మీడియాతో మాట్లాడుతూ.. మంగళవారం ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. బుధవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశాం. ఎక్కడ వెతికినా ప్రయోజనం లేకపోయింది. కాల్ లిస్ట్ చెక్ చేసి ట్రేజ్ చేస్తామని పోలీసులు చెప్పారు. ఓ అబ్బాయి మీద అనుమానం ఉందని చెప్పినా పోలీసులు పట్టించుకోలేదు. కాల్ లిస్ట్ వచ్చాక చూద్దామన్నారు. మాకు న్యాయం చేయాలి. ఇంటర్ ఫస్టియర్ పూర్తయింది. ఇప్పుడు కాలేజ్ ఓపెన్ అయితే సెకండియర్ చదవాలని' చెప్పుకొచ్చారు.

**వాడ్ని చంపేయండి సార్..** తన్మయి తల్లి మీడియాతో మాట్లాడుతూ.. తన కుమార్తెను నమ్మించి తీసుకెళ్లిన యువకుడ్ని చంపేయండి సార్. వాడు ఎంత మందిని ఇలా చేశాడో తెలియదు. ఫిర్యాదు చేసినా పోలీసులు కేసు తీసుకోలేదు. ఆరు రోజులైంది. మా పాపకు న్యాయం చేయండి' అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఓ బంధువు మాట్లాడుతూ.. మంగళవారం రాత్రి తన్మయి మిస్ అయింది. దాంతో మేం బస్టాండ్, రైల్వేస్టేషన్లో వెతికాం. బంధువులకు ఫోన్ చేస్తే రాలేదని చెప్పారు. బుధవారం రోజు వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేశారు. కొన్ని నెంబర్లు ఇస్తే నరేష్ అని ఒకడ్ని పిలిపించారు. నాకు సంబంధం లేదని ఆ అబ్బాయి చెప్పాడు. కానీ అమ్మాయి వెళ్లిపోయిన రోజు రాత్రి 9 గంటలకు వాడికే ఫోన్ చేసిందని చెబితే పోలీసులు ఏం చర్యలు తీసుకోలేదు. కాల్ లిస్ట్ ఇంకా రాలేదు. వచ్చాక దాని



ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. వాడ్ని వదిలిపెట్టొద్దు. కచ్చితంగా వాడి పనే అని చెప్పినా.. తనకు సంబంధం లేదని యువకుడు చెప్పడంతో వదిలేశారు. అదేరోజు ఆ అబ్బాయిని పట్టుకుని గట్టిగా అడిగింటే తేలిపోయేది. అమ్మాయి ఈరోజు ప్రాణాలతో ఉండేది. అనుమానం ఉందని వివరాలు, ఫోన్ నెంబర్ ఇచ్చినా.. కాల్ లిస్ట్ అంటూ కాలయాప చేశారు పోలీసులు. చివరకు డెడ్ బాడీగా మా అమ్మాయిని చూడాల్సి వచ్చిందని' ఆవేదన వ్యక్తం చేశారు.

## దళిత మైనర్ అమ్మాయి పై సామూహిక అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

### వైకాపా నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న



**అమరాపురం పల్లె వెలుగు జూన్ 08:** శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లి లో దళిత మైనర్ బాలిక పై అత్యాచార సంఘటనకు పాల్పడిన నిందితులను చట్టపరిధిలో కఠిన శిక్ష విధించాలని మడకశిర నియోజకవర్గ వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరో మైనర్ బాలిక పై ఎటువంటి అత్యాచార సంఘటనలను పునరావ ృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఇలాంటి మానవ మ ృగాలకు ఉరిశిక్ష విధించి ఈ రాష్ట్రంలో మహిళా లోకానికి పసి పిల్లలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. మైనర్ అమ్మాయి అత్యాచార ఘటనపై కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు మౌనం వీడాలని అలానే మహిళల భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు.

## నూతన గృహ ప్రవేశ మహోత్సవం కి హాజరైన సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగయ్య




**ఎమ్మిగ నూరు పల్లె వెలుగు జూన్ 8** ఉరుకుంద శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి నీ దర్శించుకుని పండితులతో వేద మంత్రాలతో ఆశీర్వాచనం అందుకున్న రంగయ్య ఉరుకుంద గ్రామ మాల ఓసురమ్మ గంగన్న ల గ ృహప్రవేశంకి రంగయ్య ని ఘనంగా స్వాగతం పలికిన దంపతులు రంగయ్య రాకతో సందడిగా మారిన గ ృహప్రవేశ మహోత్సవం అందరితో ముచ్చటించి పెద్దల ఆశీర్వాదం తీసుకున్న రంగయ్య ఇంతటి గౌరవ మర్యాదలు ఇచ్చిన మీకు రుణపడి ఉంటా అని తెలిపిన రంగయ్య రంగయ్య తో ఫొటోలు దిగడానికి ఉత్సాహం చూపిన యువత బాబాసాహెబ్ విగ్రహాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపిన రంగయ్య కార్యక్రమం లో రాయలసీమ నాయకులు పరమేష్ గోవిందు వెంకటేష్ కల్లెకుంట రామాంజనేయులు ఉసెని వీరేష్ పాల్గొన్నారు.

## తులసీదామా వృద్ధాశ్రమానికి 15 ఎల్ఈడి బల్బులు వితరణ



**మడకశిర/అమరాపురం పల్లె వెలుగు జూన్ 08:** మండల కేంద్రంలో ఎస్ ఎల్ ఎన్ కంప్యూటర్ నిర్వాహకులు పురుషోత్తమ్ తమ విద్యార్థులు మడకశిర పట్టణంలోని తులసీదామా వ ృద్ధాశ్రమానికి ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఆదివారం వెళ్లి 15 ఎల్ఈడి బల్బుల తో పాటు 100 మీటర్ వైర్ లను వితరణ చేశారు. అదేవిధంగా బాలాజీ ఫుట్వేర్ యజమాని గిరీష్ వ ృద్ధాశ్రమంలో 60 మంది వ ృద్ధులకు పాదరక్షలు అందజేశారు. అలాగే వ ృద్ధులకు ఒక్కొక్కరికి మూడు చొప్పున 90 చీరలను పంపిణీ చేయడంతో పాటు బియ్యం, పండ్లు, బ్రెడ్లు కూడా అందజేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ ృద్ధాశ్రమం నిర్వాహకులు తిమ్మప్ప మరియు కంప్యూటర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసముద్రం(వి) గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా రడం శ్రీనివాస్ గౌడ్



**కేసముద్రం, జూన్ 08(పల్లె వెలుగు:** కేసముద్రం విలేజ్ గౌడ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడుగా రడం శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామంలోని శ్రీవివేకవర్ధిని విద్యాలయం ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించి రాబోయే మూడు సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌడ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా రడం శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కదిర శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా పెదగాని సురేందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఊటుకూరి శ్రీనివాస్ గౌడ్, గాజగోని వీరన్న గౌడ్, కార్యదర్శులుగా చింతనూరి సతీష్ గౌడ్, ఊటుకూరి రవిశంకర్ గౌడ్, సహాయ కోశాధికారిగా మచ్చిక అశోక్ గౌడ్, ముఖ్య సలహాదారులుగా రడం పెద్ద వెంకన్న గౌడ్, రడం చిన్న వెంకన్న గౌడ్, చిర్ర యాకాంతం గౌడ్, ఊటుకూరి అశోక్ గౌడ్, కొత్త శ్రీనివాస్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందరరేగా అధ్యక్షులు రడం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు అందరూ ఐకమత్యంతో మెలగాలని, జనాభా దామాషా ప్రకారం మన వాటాను మనం సాధించుకోవాలని, రాజ్యాధికారంలో వాటా సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

## అంగన్వాడీ టీచర్ పై అసభ్యకరంగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకుడు

### కఠినంగా శిక్షించాలని సిఐటియు సంఘాలు, ప్రజా సంఘాలు డిమాండ్



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 08:** తాడ్వాయి మండలంలోని కాటాపూర్-2 అంగన్వాడి సెంటర్ విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్, కాటాపూర్ లోని కాంగ్రెస్ పార్టీ ఓ ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ సర్పంచ్ కు అంగన్వాడి కేంద్రం భవనం దారి సరిగా లేకపోవడంతో, ఈ సమస్యపై సుమారు ఉదయం 8 గంటల 30 నిమిషాలకు ఫోన్ చేసింది. ఆ సమయంలో ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు. సాయంత్రం సుమారు 8.30, 9.00 గంటల ప్రాంతంలో తిరిగి ఆ అంగన్వాడి టీచర్ కు ఫోన్ చేశాడు. మీరు అంగన్వాడి టీచర్లు నా మనసులో పడ్డారు. "మిమ్ములను తొక్కుతే, లేవద్దు, అని అసభ్యకరంగా మాట్లాడాడు. ఆమె దీంతో మనోవేదనకు గురై సిఐటియు అంగన్వాడి యూనియన్ నాయకులకు, ప్రజా సంఘాలకు ఆమె ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో ఆమె బాధను విన్నవించింది. నాకు న్యాయం చేయాలని, ఇదివరకు ఒకసారి కూడా ఇలానే అసభ్యకరంగా మాట్లాడడని ఆమె బాధపడింది. గ్రామపంచాయతీ వద్దకు వచ్చిన మాజీ సర్పంచులు, సిఐటియు నాయకులు, వివిధ ప్రజా సంఘాల కుల సంఘాల యూత్ నాయకులు ఆ కాంగ్రెస్ నాయకునికి ఫోన్ చేశారు. మీరు ఏం మాట్లాడారు ఒక అంగన్వాడీ టీచర్ తో ఇలా అసభ్యకరంగా మాట్లాడవచ్చా గ్రామపంచాయతీలో సమస్య పరిష్కరించుకుందాం అని ఫోన్ చేశారు. కానీ ఆయన ముఖం చాటేశాడు. ఫోను కొద్దిసేపు కలవకుండా పెట్టుకున్నాడు. ఆ తర్వాత ఫోన్లో మాట్లాడి 13వ తారీకు గ్రామ పంచాయతీలోని గ్రామ పెద్దల సమక్షంలో సమస్యను పరిష్కరించుకుందామని హామీ తీసుకున్నారు. అంగన్వాడి టీచర్ నాకు న్యాయం చేయాలని ఈ కాంగ్రెస్ నాయకుడు ఇలా ఎన్నోసార్లు అసభ్యకరంగా మాట్లాడాలని, ఒక అంగన్వాడీ టీచర్ అయిన, ఒక దళిత మహిళ అని నన్ను అవమాన పరుచుతూ, అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నాడు మాకు న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు. న్యాయం జరగకపోతే సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంచలంచలుగా ఉద్యమాలు ఉద ృతం చేస్తూ ఈ సమస్యను మంత్రి సీతక్క ద ృష్టికి తీసుకెళ్తామని ఆమె అన్నారు.

## మిత్రుని కుటుంబానికి రూ.21 వేల ఆర్థిక సహాయం.



**కేసముద్రం, జూన్ 08( పల్లె వెలుగు:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామానికి చెందిన కొండ నాగయ్య ఇటీవల అనారోగ్యంతో మ ృతిచెందగా, నాగయ్య కుటుంబానికి కేసముద్రం స్టేషన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న మిత్రులు రూ.21 వేల ఆర్థిక సాయాన్ని నాగయ్య భార్య, కుమార్తె లకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిగిరి చిన్న సాంబయ్య, జక్కుల ఉదయ్, కళింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు దక్కలేదు.

### మాజీ జెడ్పిటిసి రామాసహాయం శ్రీనివాస్ రెడ్డి.



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 08:** మలుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి రామసాయం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం కటాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇల్లు మంజూరు చేస్తామని చెప్పి నిరుపేదలకు ఇవ్వకుండా ఐదు నుంచి పది ఎకరాల భూమి ఉన్న లబ్ధిదారులను ఎంపిక చేయడం దారుణమని వెంటనే అర్హులను గుర్తించి ఇవ్వాలని టీ న్యూస్ పై అక్రమ కేసులు బనాయించడం పత్రిక రంగంలో ఎవరికైనా సమానమేనని ఇలాంటి దుర్మార్గ చర్యలకు పూనుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.రాజీవ్ యువశక్తి ఎంపికలో కూడా అర్హులైన నిరుద్యోగులను ఎంపిక చేయాలని పార్టీ కార్యకర్తలను ఎంపిక చేయడం సరైన కాదాని అన్నారు.మేడారంలోని ఇసుక దందాను కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమంగా దోచుకుంటున్నారని ఇక్కడ తాసిల్దారుగా గిరిబాబు, మంజుల వచ్చి కొద్ది రోజులకే బదిలీ చేయించడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు దక్కుతుందని అక్రమంగా సంపాదించుకోవడానికి ఓడికట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్రావు, న్యాశెట్టి రమేష్, మాజి సర్పంచ్ గౌరమ్మ, జాజ చంద్రం సయ్యద్ హుస్సేన్,రంగు సత్యం,శ్రీకాంత్, క ృష? తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య




**హనుమకొండ జిల్లా అర్బన్ న్యూస్ ( పల్లె వెలుగు ) జూన్ 8:** హనుమకొండ: పట్టణంలోని హసన్ పర్తి ఎర్రగట్టుగుట్ట వద్ద బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, తన ఆత్మీయ మిత్రుడు దాసు సురేష్ దంపతుల ఏకైక పుత్రిక బేబీ కనిష్క మొదటి జన్మదిన వేడుకలకు జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై చిన్నారిని దీవించారు. శతమానంభవతి శతాయుష్మాన్ భవః అని ఆశీర్వదించారు. ఈ సందరరేగా సామాజిక ఉద్యమకారులు, బడుగు బలహీన వర్గాల ఉద్యమ నాయకులు దాసు సంధ్య-సురేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పాక శ్రీనివాస్ యాదవ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నగేష్, ఉపాధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కట్టేదెలా..?

### నిర్మాణం చేపడతారా.. లేదా..?

### లబ్ధిదారులకు గృహనిర్మాణ శాఖ తాఖీదు

### శివారు లోతట్టు ప్రాంతాల్లో నిర్మాణం ఎలా?

### ఎటూ తేల్చుకోలేని ఇళ్ల లబ్ధిదారులు

### రాయితీ పెంచినా నిరాసక్తత

ప్రధానమంత్రి ఆవాస యోజనలో గత వైసీపీ ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు లబ్ధిదారులకు శాపంగా మారాయి. పట్టణాలకు దూరంగా, లోతట్టు ప్రాంతాల్లో సెంటు స్థలాన్ని కేటాయించారు. ఇప్పటికీ కొన్ని లేఅవుట్లను పూడిక చేపట్టలేదు. లబ్ధిదారు లకు కేటాయించిన స్థలాలు ఇళ్ల నిర్మాణానికి అనువుగా లేవని ఆసక్తి చూపడం లేదు. లబ్ధిదారు ఇల్లు నిర్మించుకోవాలంటే కనిష'ంగా రూ. 5 లక్షలు వ్యయం అవుతుంది. ప్రభుత్వం రూ. 1.80 లక్షలు మాత్రమే ఇస్తోంది. కూటమి అధికారం లోకి వచ్చిన తర్వాత ఎస్సీ, బీసీ కేటగిరీ లబ్ధిదా రులకు అదనంగా రూ. 50 వేలు పెంచారు. ఎస్టీలకు రూ.75వేలు అదనపు రాయితీ ప్రకటించింది. అయినా లబ్ధిదారుల్లో చలనం లేదు. ఇళ్లు నిర్మించుకోలేమన్న ఉద్దేశంతో ముఖం చాటేస్తున్నారు. ఇటీవల సచివాల యాల సిబ్బంది వివరాలు సేకరించారు. నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించారు. నిర్మాణా లు చేపట్టకపోడానికి కారణాలను అడిగి తెలుసు కున్నారు. లిఖితపూర్వకంగా మరోసారి లబ్ధిదా రుల కు నోటీసులు ఇవ్వనున్నారు. నిర్మాణాలు చేపట్ట కుంటే తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఆసక్తి చూపని లబ్ధిదారులు స్థలాలను రద్దు చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

**20 వేల మంది వెనకడుగు**

జిల్లాలో ఇళ్లు కట్టుకోలేని లబ్ధిదారులు 20వేల మంది ఉన్నారు. వాస్తవానికి ప్రధానమంత్రి ఆవాస యోజనలో 72 వేల ఇళ్లు మంజూరయ్యాయి. కాంట్రా క్టర్లు దాదాపు 11వేల ఇళ్లు నిర్మించాల్సి ఉంది. మరో 20 వేల మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి చూపలేదు. భీమవరం, తణుకు లేఅవుట్లలో ప్రభు త్వం ఇప్పటి వరకు పూడిక చేపట్టలేదు. ఇదికూడా లబ్ధిదారులు వెనుకంజకు కారణమైంది. మరోవైపు తణుకు పట్టణంలో లబ్ధిదారులకు ఏడు కిలోమీటర్ల దూరంలోని లోతట్టు భూముల్లో స్థలాలు ఇచ్చారు. దాంతో పెద్ద మొత్తంలో వెచ్చించి నిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ, భూమి పూజ.





**కేసముద్రం, జూన్ 08 పల్లె వెలుగు :** ఇందిరమ్మ ఇల్లుతో పేదింటి కళ నెరవేరుతుందని తాళ్లపూసపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నరేటి కొమురయ్య అన్నారు. మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మురళీ నాయక్ ఆదేశాల మేరకు ఆదివారం గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగజ్యోతితో కలిసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 30 మందికి ఇళ్ల మంజూరు పట్టాలను అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన తీగల దశరథం-స్వరూపల ఇందిరమ్మ గ ృహ నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద వారి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు క ృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లను తప్పకుండా 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, 30 మంది లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేసిన ప్రభుత్వానికి, ఎంఎల్ఏ మురళీ నాయక్ లకు కొమురయ్య ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేటేరు వెంకన్న, అల్లి అశోక్, బోయిన ఉప్పలయ్య, శీలం యాకన్న, కాలేరు వెంకన్న, బండారి సత్తయ్య, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.